TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

**మంచిమాట**

పైవారితో గౌరవంగా సాటివారితో స్నేహంగా మెలగడం కాదు, తనకన్నా తక్కువవారితో మెలిగే తీరే వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది.

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 21 మంగళవారం, ఫిబ్రవరి 24, 2026, పేజీలు - 08 వెల : 4/-

## తెలంగాణలో మే 11 నుంచి జూన్ 9 వరకు

# ఇళ్ల గణన

- కేబినెట్ భేటీలో వివరించిన సీఎస్
- కొనసాగుతున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- శాసనసభ బడ్జెట్ సమావేశాలపై మంత్రివర్గ భేటీలో చర్చ
- ధాన్యం సేకరణపైనా కేబినెట్‌లో చర్చ



**హైదరాబాద్ :** సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ కొనసాగుతోంది. మంత్రివర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చిస్తున్నారు. ముఖ్యంగా శాసనసభ బడ్జెట్ సమావేశాలపై భేటీలో చర్చ జరుగుతోంది. వేసవి కాలం మొదలైనందున వచ్చే 3 నెలలపాటు తాగునీటి సరఫరా ప్రణాళిక తో పాటు, ఆరోగ్యం, విద్యకు సంబంధించిన అంశాలపై కేబినెట్‌లో చర్చ జరుగుతున్నట్లు సమాచారం. 2027లో జనగణన ప్రక్రియ : కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణన 2027ను చేపట్టేందుకు రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గం చర్చించినట్లు సమాచారం. రెండో దశ జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చేపడుతారు. నిర్ణిత షెడ్యూల్ ప్రకారం తొలి విడత జరిగే ఇండ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్) రాష్ట్రంలో మే 11వ తేదీన ప్రారంభించి జూన్ 9 వరకు చేపట్టే ందుకు ఏర్పాట్లు చేసినట్లు చీఫ్ సెక్రెటరీ రామకృష్ణరావు వివరించారు. హౌజ్ లిస్టింగ్?కు కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నల నమూనాను వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జన గణన ప్రక్రియలో పాలుపంచుకుంటారు. పలు అంశాలపై చర్చ : భూసేకరణ, భూముల కేటాయింపులు, ఉద్యోగాల భర్తీ, రైతు భరోసా నిధుల విడుదలపై కూడా కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 5 సాగునీటి ప్రాజెక్టులకు సవరించిన అంచనాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య పథకం, యంగ్ ఇండియా స్కూళ్లకు భూముల కేటాయింపుపై, ధాన్యం సేకరణపైనా కేబినెట్‌లో చర్చించనున్నట్లు సమాచారం.

## నా పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకూ

# అనుమతి లేదు



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకూ అనుమతి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. తన పేరుతో కొంతమంది సంస్థలు ఏర్పాటు చేసిన విషయంపై ఆయన స్పందించారు. ఎవరైనా పనిచేయాలనుకుంటే బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేటీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన'.. పేరుతో కార్యకలాపాలు చేపట్టవద్దని చెప్పారు. తన పేరుతో ఎలాంటి సంస్థలకూ అనుమతి లేదని.. అలాంటి ప్రయత్నా లను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోమని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇలాంటి సంస్థలకు ఎటువంటి గుర్తింపు, అనుమతి లేదనే విషయాన్ని అందరూ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా పనిచేయాలనుకుంటే ఖచ్చితంగా భారత రాష్ట్ర సమితి పరిధిలోనే పనిచేయాల్సి ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. తన పేరుతో పలు సంస్థల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను ఆపేయాలని.. తనపై అభిమానం ఉన్నవాళ్లు భారత రాష్ట్ర సమితితో కలిసి పని చేయొచ్చని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు

## స్వర్ణాంధ్ర 2047 విజన్‌తో తలసరి

# ఆదాయం భారీగా పెంపు



**అమరావతి, ఫిబ్రవరి 23 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅసెంబ్లీలో (సోమవారం) సంక్షేమ బడ్జెట్ కేటాయింపులపై చర్చించారు. సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా కూడా వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. సంక్షేమం విషయంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ఆటో కార్మికులు, మత్స్యకారులు, చేనేతలకు కూడా మేలు చేశామని తెలిపారు. సాంకేతికత సాయం తీసుకున్నాం..నిత్యావసర సరకులు కూడా సక్రమంగా అందించేలా సాంకేతికత సాయం తీసుకున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఎక్కువ కేటాయింపులు చేశామని చెప్పుకొచ్చారు. బడ్జెట్ కేటాయింపులు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని వివరించారు. స్వర్ణాంధ్ర – 2047 విజన్‌లో భాగంగా తలసరి ఆదాయం రూ.3 లక్షల నుంచి రూ.54 లక్షలకు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భావితరాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. అంగన్‌వాడీ నుంచి స్కూళ్లు, కాలేజీల వరకూ మంచి విద్య, వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పేద వర్గాల ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించామని సీఎం చెప్పారు. పీ4 ద్వారా ఆర్థిక అసమానతల తొలగింపు..పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించటానికి చర్యలు తీసుకుంటున్నామని చంద్రబాబు తెలిపారు. 10 లక్షల బంగారు కుటుంబాలను లక్షమంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని వివరించారు. 'నిరంతరం పర్యవేక్షిస్తేనే ఏ కార్యక్రమమైనా ఫలితాలనిస్తుంది. అట్టడుగున ఉన్న పేదవర్గాలనూ ఆదుకునేలా పీ4 ప్రణాళికలు ఉన్నాయి.


## సుప్రీంకోర్టులో గౌరవెల్లి ప్రాజెక్ట్ కేసు గెలుస్తాం



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** గౌరవెల్లి ప్రాజెక్టు.. అనేక కారణాలు, లీగల్ సమస్యల వల్ల ఆలస్యం అవుతుందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి(ంవశ్రీఖఅస్త్రుఋఖ వీఅఅఅర్వతీ ఖ్ఖఎ ఖబఋతీ =వ౦౦ఎ) వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్.. సచివాలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్టు కాలువల భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేసేలా సమీక్షా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టు కోసం తమ మీద ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ మూడు జిల్లాల కలెక్టర్‌లు, రాష్ట్ర అడ్వకేట్ జనరల్, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని అన్నారు. లీగల్ ఇబ్బందులపై చర్చ..గౌరవెల్లి ప్రాజెక్టులో లీగల్ ఇబ్బందులు ఎలా క్లియర్ చేయాలో చర్చించామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు భూసేకరణ, పనుల వేగవంతంపై ఎలా ముందుకు వెళ్లాలో చర్చించామన్నారు. భూసేకరణ విషయంలో హామీ ఇచ్చామని తెలిపారు. సంబంధిత నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చామని అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు సుప్రీంకోర్టులో ఈ ప్రాజెక్టు కేసు విచారణ ఉందని ప్రస్తావించారు. సర్వోన్నత న్యాయస్థానంలో ఎన్వీరాన్‌మెంట్ కేసు గెలుస్తామనే విశ్వాసం తమకుందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును అన్ని విధాలుగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టు నీళ్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి రావడానికి కావల్సిన పెండింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులు, ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ మార్పులు

- రాబోయే మూడు రోజులు వర్ష సూచన!




**హైదరాబాద్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అటు ఆంధ్రప్ర దేశ్, ఇటు తెలంగాణలో కొన్ని చోట్ల ఎండలు మండుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై వర్షాలు కురుసు _న్నాయి. అమరావతి మరియు హైదరాబాద్ వాతావరణ కేంద్రాల తాజా సమాచారం ప్రకారం, ఫిబ్రవరి 23 నుంచి రాబోయే మూడు రోజుల పాటు రెండు రాష్ట్రాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది.

## బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి

# ఆ రాష్ట్ర ప్రజలకు మోదీ లేఖ



**న్యూ ఢిల్లీ :** మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని (ప్రభుత్వాన్ని మార్చాలని) ప్రజలను కోరారు. బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంగాల్ ప్రజలకు నరేంద్ర మోదీ సోమవారం లేఖ రాశారు. ఈ లెటర్లను బీజేపీ కార్యకర్తలు రాష్ట్ర ప్రజలకు అందించనున్నారు. "మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తాయి. రానున్న తరం భవిష్యత్తు మీరు బాగా ఆలోచించి తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. నేడు 'సోనార్ బంగ్లా' గురించి కలలు కనే ప్రతి యువకుడు, వృద్ధుడు, మహిళలు చాలా బాధలో ఉన్నారు. వారి బాధ నా హృదయాన్ని తాకింది. అందువల్ల నేను నా గుండె లోతుల్లో నుంచి ఒక తీర్మానం చేస్తున్నాను. బంగాల్‌ను వికసిత్ (అభివృద్ధి చెందిన), సంపన్నమైన రాష్ట్రంగా మార్చాలనేది నా సంకల్పం" అని మోదీ లేఖలో పేర్కొన్నారు. టీఎంసీపై విమర్శలుగత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీర్వాద బలంతో తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం నుంచి యువత కలలను నెరవేర్చడం వరకు, మహిళలను సాధికారపరచడం నుంచి సమాజంలోని ప్రతి వర్గాన్ని చేరుకోవడం వరకు తమ ప్రభుత్వ విధానాలు, నిరంతర ప్రయత్నాల సానుకూల ఫలితాలు నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీ సర్కార్‌పై మోదీ మండిపడ్డారు. "బంగాల్ ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోయినా రాష్ట్రంలో దాదాపు 5 కోట్ల మంది ప్రజల చేత 'జన్ ధన్ యోజన' ఖాతాలు ఓపెన్ చేయించాం. 'స్వచ్ఛ భారత్ అభియాన్' కింద రాష్ట్రంలో 85 లక్షల మరుగుదొడ్లు నిర్మించాం. బంగాల్‌ను పాలిస్తున్న టీఎంసీ సర్కార్ పేదల జీవనోపాధిని లాక్కుంటోంది. మేము మాత్రం చిరు వ్యాపారులు, వ్యవస్థాపకులకు రూ.2.82 లక్షల కోట్ల విలువైన రుణాలు అందించాం. 'అటల్ పెన్షన్ యోజన' కింద 56 లక్షల మంది సీనియర్ సీటిజెన్స్‌కు ఊరట కల్పించాం. 'ఉజ్వల యోజన' ద్వారా కోటి కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్‌లను అందించాం. తద్వారా మాతృమూర్తులు, సోదరీమణులను పొగ నుంచి విముక్తి కల్పించాం."

# అనాథలకు ఉపాధి కల్పన

## తెలంగాణ ప్రభుత్వం కీలక ఒప్పందాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** అనాథ పిల్లల ఉద్యోగ కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అథారిటీ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీతో (ఫిక్కీ) తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఒప్పందాలు కుదుర్చుకుంది. తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రభుత్వ సంరక్షణలో ఉన్న అనాథ యువతకు విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ కల్పన దిశలో ఒప్పందాలు జరిగాయి. ఎయిర్‌పోర్టు ఆపరేషన్, కార్గో, గ్రౌండ్ హ్యాండ్లింగ్ వంటి కోర్సుల్లో దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నాయి. ఈ శిక్షణ ద్వారా అనాథ యువతకు ప్రైవేట్, అంతర్జాతీయ స్థాయి విమానయాన సంస్థల్లో ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని 2026 మార్చి నుంచి శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో అకాడమీలో ప్రారంభించనున్నారు. ప్రభుత్వ సంరక్షణలో, శక్తి సదన్‌లో ఉంటున్న అనాథ యువతకు ఉద్యోగ అవకాశాల లక్ష్యంగా శిక్షణ ఇవ్వనున్నారు. పాలిటెక్నిక్ చదువుతున్న అనాథ అమ్మాయిలకు ఫిక్కి నిర్వాహకులు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. చదువుకునే కాలంలోనే ఇండస్ట్రీ ట్రైనింగ్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారు. అంగన్వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ ట్రైనింగ్ శిక్షణ కోసం అజీమ్ ప్రెమ్జీ యునివర్సిటీతో ఒప్పందం చేసుకున్నారు. అంగన్వాడీ టీచర్లకు ఇంగ్లిష్‌పై శిక్షణ, పాలన కేంద్రాల్లో చిన్నారులకు అందిచాల్సిన సేవలపై శిక్షణని అజీమ్ ప్రెమ్జీ యునివర్సిటీ ఇవ్వనుంది.

## 'అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా'

# షబ్బీర్ అలీకి ఎమ్మెల్యే కాటిపల్లి సవాల్!



**కామారెడ్డి జిల్లా :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల వ్యవహారంపై రాజకీయ యుద్ధం ముదిరింది. తనపై వస్తున్న అవినీతి ఆరోపణలను నిరూపిస్తే తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీకి సవాల్ విసిరారు. ఈ వివాదానికి సంబంధించి వాస్తవాలను వెలికితీయాలని కోరుతూ ఆయన సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నిజాలు బయటపెట్టాలని కలెక్టర్‌కు వినతిడిగ్రీ కళాశాల భూములకు సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కాలేజీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారన్న ఆరోపణల్లో వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ భూముల వ్యవహారంపై ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డులను ఇవ్వాలని ఇపటికే ఆర్టీఐ ద్వారా కోరినట్లు వెల్లడించారు. డిగ్రీ కళాశాల భూముల విషయంలో నేను ఒక్క గజం భూమినైనా ఆక్రమించినట్లు లేదా అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవిని వదులుకుంటాను అని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ లబ్ధి కోసమే సత్యదూరమైన ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. పోలీసుల తీరుపై ఆగ్రహంకామారెడ్డిలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసుల వ్యవహారశైలిపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. తనను కలవడానికి వస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులను పోలీసులు అక్రమంగా అడ్డుకుంటున్నారని, అదే సమయంలో కాంగ్రెస్ నాయకులను ఎందుకు వదిలేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకూడదనే ఉద్దేశంతోనే తాను సహనంతో ఉన్నానని, కానీ ప్రభుత్వం తనపై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపించారు. కామారెడ్డి భూ వివాదం ఇప్పుడు రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే కలెక్టర్‌ను కలవడంతో ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం ఏ విధంగా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. త్వరలోనే ఈ భూముల చిక్కుముడి విడిపోతుందని, ఎవరు దోషో ప్రజలకు తెలుస్తుందని కాటిపల్లి ధీమా వ్యక్తం చేశారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 4
మంగళవారం,
ఫిబ్రవరి 24, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన బలహీన వర్గాలపై దాడులు తప్పడం లేదు

**- వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఫిబ్రవరి23:** ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఎస్సీ ఎస్టీ బీసీ బలహీన వర్గాల పై దాడులు హత్యలు అత్యాచారాలు కులపరమైన దూషణలు తప్పడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రింట్ మీడియా మిత్రులకు ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తూ ఆయన మాట్లాడారు ఎవడు రాసిండు ఈ కుల విభజనొ కానీ యుగాలు గడిచిన తరాలు మారిన తలరాతలు మారినట్టుగా కులవిక్ష అంటరానితనం గ్రామాలలో పట్టిపీడిస్తున్నపరిస్థితి ఉందని దీనికి కారణం రాజ్యాంగపరమైన చట్టాలు సక్రమంగా అమలు కాకపోవడం అమలు చెయ్యడంలో ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుందని ఆయన విమర్శించారు తాడూరు మండలం కుమ్మెర గ్రామం నాగర్ కర్నూల్ జిల్లాలో బిసి రజక కులానికి చెందిన వారిని గుళ్లోనికి రానీయకపోవడం దూషించడం కొట్టడం దేవుని దర్శనం కావాలంటే పైకం చెల్లించాల్సిందే అని ఉకుంజారీ చేయడం అనేది కుల పిచ్చి గాళ్ళ అక్కడున్న అగ్రవర్ణ రెడ్డి సామాజిక వర్గం ఇలాంటి ఘటనలకు పాల్పడడం అనేది హేనమైన చర్య ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై కేసులు నమోదు చేయలేక రాజకీయ ఒత్తిడి లకు లోనైనా పోలీసు యంత్రాంగం కూడా ఇందులో దోషులుగా చూడాల్సిన అవసరం ఉన్నది అని ఆయన అన్నారు పసి పిల్ల అని చూడకుండా మదమెక్కిన కులమైకంతో కాలుతో తన్ని చంపడం అనేది రజాకార్ల జమాన గుర్తుకు వస్తుందిఇలాంటి ఘటనలు కొత్తేవి కావు కానీ కనికరం లేకుండా పసి పాపను కూడా కాలుతో తన్నిన కుల దురంకార అగ్రవర్ణ వ్యక్తులపై హత్యా నేరం కులవేక్ష అంటరానితనం మానవ హక్కుల ఉల్లంఘన అకారమైన దాడి ఇవన్నీ కూడా పరిగణములోకి తీసుకొని చట్టపరమైన సెక్షన్ల ద్వారా వారిని కఠినంగా శిక్షించాలి బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు దానితో పాటు ఆ సామాజిక వర్గం నుంచి ఎన్నికైన ఎంపీలు ఎమ్మెల్యేలు అధికారులుఅందరు కూడా ఈ ఘటనపై స్పందించాలి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం పరంగా వారిని ఆదుకొని దాడులకు పాల్పడ్డ వారిపై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి తక్షణమే చర్యలు తీసుకోవాలి లేనియెడల కలిసి వచ్చే ప్రజా సంఘాలను రాజకీయ పార్టీలను అన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉంటుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సెకండ్ ఎడిషన్ సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ముగింపు సభలో మంత్రి వాకిటి శ్రీహరి





**నమస్తే భరత్,,,,23=2=2026=నారాయణపేట జిల్లా**
మక్తల్ లో నాలుగు రోజుల పాటు జరిగిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకలకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథి గా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్లో పురుషుల విభాగంలో రంగారెడ్డి జిల్లా జట్టు పై వనపర్తి జిల్లా 20 పాయింట్ల తేడాతో గెలుపొందగా, మహిళల విభాగంలో రంగారెడ్డి జిల్లా జట్టు పై జోగులాంబ గద్వాల జిల్లా జట్టు 5 పాయింట్ల తేడా తో గెలుపొందింది. ఇరు జట్ల మధ్య ఆడుతున్న తీరును మంత్రి శ్రీహరి స్వయంగా వీక్షించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ...నాలుగు రోజుల పాటు మక్తల్ లో అంగరంగ వైభవంగా కబడ్డీ పోటీలు జరిగాయన్నారు. 33 జిల్లాల నుండి సుమారు 1200 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు.మక్తల్ ప్రాంతానికి కబడ్డీ కి అవినాభావ సంబంధం ఉందని తెలియజేశారు.మైదానం మాత్రమే క్రీడలో ఓడినా కూడా మళ్ళీ గెలిచే కసి వచ్చేలా చేస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకు మానసికంగా కుంగి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలు మాత్రమే వీటన్నిటికీ పరిష్కారం చూపగలవని ఆశాభావం వ్యక్తం చేశారు.ఓటమి గెలుపునకు తొలి మెట్టు అని క్రీడాకారులకు సూచించారుక్రీడలపై ఆశ,శ్వాస ఉంటేనే ఉత్తమ క్రీడాకారులుగా రానిస్తారని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచాన్ని వదిలి క్రీడలపై ధ్యాస పెడితే ప్రపంచం మొత్తం మీ వైపు చూస్తుందన్నారు. మక్తల్ లో 25 కోట్ల తో స్టేడియం త్వరలో నిర్మించబోతున్నట్లు మంత్రి తెలియజేశారు.రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి మక్తల్ కు పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి వారికి హితబోధ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకు స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఆటలు ఆడే సమయంలో క్రీడాకారులకు ఏదైనా గాయం అయితే వారికోసం గచ్చిబౌలి లో హాస్పిటల్ నిర్మించనున్నట్లు తెలిపారు.మక్తల్ లోనిర్వహించిన కబడ్డీ పోటీలతో రాష్ట్రలోనే గొప్ప పేరు వచ్చిందని మంత్రి వెల్లడించారు. నాలుగు రోజుల పాటు క్రీడా కారులకు అన్ని వసతులు కల్పించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కబడ్డీ పోటీలను విజయవంతం చేసిన అధికారులను ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# నా పిల్లల విద్య భవిష్యత్తు కోసం

**- భద్రాచలం విద్య సంస్థల చుట్టూ మద్యం-గుట్కాల మాఫియా...!**
**- ఎస్ఐ స్వప్న ఆకస్మక తనిఖీలు-అక్రమ వ్యాపారాల గుండెల్లో వణుకు...!**



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:** భద్రాచలం పట్టణంలో స్కూల్ కాలేజ్ ఆవరణాల సమీపంలో మద్యం మరియు గుట్కాల అక్రమ విక్రయం విచ్చలవిడిగా కొనసాగుతున్న సంగతి స్థానిక ప్రజలను ఆందోళనలకు గురిచేస్తుంది పిల్లల భవిష్యత్తును నాశనం చేసే ఈ అక్రమ వ్యాపారంపై పోలీస్ శాఖ కఠిన చర్యలు ప్రారంభించింది. సోమవారం నాడు ఎస్ఐ స్వప్న అకస్మాత్తుగా పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో కొన్ని షాపుల్లో అక్రమంగా నిల్వ చేసిన మద్యం బాటిళ్లు గుట్కా ప్యాకెట్లు బయటపడ్డాయి. వాటిని సీజ్ చేసి సంబంధిత వ్యక్తులను స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై స్వప్న మాట్లాడుతూ ఇలా చాలాసార్లు మేము హెచ్చరించాము మీరు అమ్మ వద్దు అని చెప్పినా కూడా అమ్ముతూనే ఉన్నారు అని అన్నారు చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన శిక్షలు తప్పవు అని అన్నారు. ఇకపై ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తాం విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని మద్యం గుట్కాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రజలు కూడా సహకరించాలని అక్రమ విక్రయాలపై సమాచారం అందించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. భద్రాచలం పట్టణంలో విద్యాసంస్థల చుట్టూ జరుగుతున్న ఈ అక్రమ వ్యాపారాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు మరియు విద్యావేత్తలు అంతేకాకుండా పోలీస్ శాఖ సిబ్బంది ఈ సందర్భంగా తెలియజేశారు.

# మాజీ ఎంపీటీసీ అంజమ్మని పరామర్శించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

**నమస్తే భరత్,,,, 23-02-2026 జడ్చర్ల నియోజకవర్గం** జడ్చర్ల మండలం లోని గుట్టకాడి పల్లే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అంజమ్మ కి ఇటీవలే రోడ్డు ప్రమాదం జరిగింది ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ గారు ఇవాళ ఉదయం వారి నివాసానికి వెళ్లి అంజమ్మ గారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు తేలుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అలాగే వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.



# గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్





**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం**
గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే ఆదివాసి గిరిజనులు వారికి సంబంధించిన అన్ని గుర్తింపు పత్రాలు పొందుపరచి దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ, ప్రతి గిరిజన కుటుంబాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూసమస్యలు, కిరాణాషాపులు ,ఫ్యాన్సీ స్టోర్లు రుణాల కొరకు, రాజీవ్ గిరి వికాసం ద్వారా సబ్సిడీ రుణాల కొరకు, కరెంటు, బోరు మోటారు ఇప్పించుట కొరకు, జీవనోపాధిపెంపొందించుకోవడానికి స్వయం ఉపాధి రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ ప్రోత్సాహాల కొరకు ,గిరిజన రైతులకు రైతుబంధు రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు మరియు తమ పంట పొలాలలో సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించడం కొరకు, దీర్ఘకాలిక జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. ఏంకూర్ మండలంకు చెందిన పద్మ డైలివేజ్ ఉద్యోగం ఇప్పించుట కొరకు, ఇల్లందు మండలం రొంపేడ్ గ్రామానికి చెందిన మోతిలాల్ ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలు ఇప్పించుట కొరకు, పినపాక మండలం ఏడుల్ల బయ్యారం గ్రామానికి చెందిన రమాదేవి సీతారామ ప్రాజెక్టు కింద భూములు పోయినందున నష్టపరిహారం ఇప్పించుట కొరకు, టేకులపల్లి మండలం వాగొడ్డు గ్రామానికి చెందిన సోనా తమ పొలములో సోలార్ బోరు తవ్వించుకొనుటకు అనుమతి ఇప్పించుట కొరకు, కొనిజర్ల మండలం రామ నర్సయ్య నగర్ గ్రామానికి చెందిన చంటి రైతుబంధు రుణం ఇప్పించుట కొరకు, జూలూరుపాడు మండలం భూక్య తండా గ్రామానికి చెందిన కృష్ణ సోలార్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, చంద్రుగొండ మండలం బుచ్చన్న గూడెం గ్రామానికి చెందిన కృష్ణయ్య పోడు పట్టా పుస్తకం ఇప్పించుట కొరకు, గార్ల మండలం బాలాజీ తండా గ్రామానికి చెందిన అంజి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో దాదాపు 250 కి పైగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకంగా ఆన్లైన్లో నమోదు చేసి, విడతల వారీగా వారి దరఖాస్తులను పరిష్కారమయ్యేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్ సి ఓ గురుకులం అరుణ కుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏవో సున్నం రాంబాబు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా,డిటి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ ఏ ఈ హరిత, హౌసింగ్ ఏఈ హేమంత్, ఎల్ టి ఆర్ డీటీ నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, హెచ్ ఇ ఓ లింగ నాయక్, డి ఎం జీసీసీ విభాగం విజయ్ కుమార్, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అనసూయ, సిబ్బంది మోహన్, స్వాతి

# గిరిజనులం హిందువులం ఈ దేశ సంస్కృతి వారసులం

**- భారతదేశ వ్యాప్తంగా 700కు పైగా తెగల గిరిజనులు తమ విశ్వాసాలను ప్రకృతి ఆరాధన సిద్ధాంతాన్ని నమ్మి జీవన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు**



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
ఆదివాసులు ఈ తెగలు రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలకు అనుగుణంగా వీరి జీవనం కొనసాగించవలసిన అవసరం ఉన్నది కానీ తన తెగ యొక్క విశ్వాసాలకు సంస్కృతి సాంప్రదాయాలను జీవన విధానాన్ని తూట్లు పొడుస్తూ ఇస్లాంలోకి, లేదా క్రిస్టియన్ లోకి మారుతూ మత విశ్వాసాలను సంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను పూర్తిగా వదిలేస్తూ తెగల యొక్క ఉనికిని, దెబ్బతీసే విధంగా వ్యూహరచన చేస్తున్నారుఇది రాజ్యాంగానికి విరుద్ధంగా జరుగుతున్న ప్రక్రియ దీనిని యావత్తు సమాజం గమనించవలసిన అవసరం ఉన్నది. రాజ్యాంగంలో 2ఎ (2) నిబంధనలతో గిరిజన ఆదిమ విశ్వాసాలను చదివించిన త్యజించిన క్రైస్తవ మతం లేదా ముస్లిం మతంలోకి మారిన ఏ వ్యక్తి అయినా షెడ్యూల్ తెగకు సంబంధించిన సభ్యుడిగా పరిగణించకూడదు. జులై 10, 1967న జాయింట్ పార్లమెంటరీ కమిటీ సిఫారసు మేరకు అట్టి వ్యక్తి కానీ దురదృష్టం ఏమిటంటే ఇలా క్రైస్తవంలోకి మారిన, లేదా ఇస్లాంలోకి మారిన వ్యక్తులు గిరిజనుల యొక్క ఫలాలను 80 శాతం మేరకు అనుభవిస్తూ అసలైన గిరిజనులను మోసం చేస్తూ వారి యొక్క విశ్వాసాలను సిద్ధాంతాలను ఆచార్య వ్యవహారాలను ఈ రెండు మతాల్లోకి మారిన వ్యక్తులు పొరపాటున కూడా పాటించరు పైగా సైతానులు, కాపర్ల పేరుతో అసలు తెగలను తూలనాడుతూ వారి సంఘ జీవనానికి వినాశకారిగా మారుతున్నారు.మతం మారిన వ్యక్తులు కాబట్టి ఇది రాజ్యాంగ విరుద్ధమైన పోకడ ఇలా మతం మారిన వ్యక్తులు గిరిజన రిజర్వేషన్ల ఫలాలు చట్టం ప్రకారం నేరమైనది. ఇలా 75 సంవత్సరాలుగా గిరిజనులను నిర్మూలిస్తూ, వారి ఆచార వ్యవహారాలను అవమానిస్తూ, వారి పొలాలనే తింటున్న ఇలాంటి మత చాందస వాదులను అరికట్టవలసిన అవసరం ఉన్నది హిందూ అంటే మతం కాదు హిందూ అంటే జాతీయత. హిందుత్వంలో గొప్ప దేశభక్తి ఈ మిడి ఉన్నది దేశం తర్వాత, సమాజం, తర్వాత కుటుంబం, తదుపరి వ్యక్తికి ప్రాధాన్యతను చూడవచ్చు అదే ఇతర మతాలలో చూసినట్లయితే ముందు మతానికి సంబంధించిన సిద్ధాంతాలకు కరాఖండిగా మతానికి ప్రాధాన్యతనిస్తాయి మత సిద్ధాంతాలని రాజ్యాంగాన్ని కంటే ఎక్కువగా భావిస్తాయి కాబట్టి ఇక్కడ సమతుల్యత దెబ్బ తినే అవకాశం ఉంది సమాజపరంగా భారతదేశంలో భిన్న మతాలు ఉన్నప్పటికీ జైన, బుద్ధ మొదలగు ఆచారాలు ఉన్న ఇవి హిందూ క్రిందకు వస్తాయి.

**డాక్టర్ మైపతి సంతోష్ కుమార్ వనవాసి కళ్యాణ పరిషత్ కార్యదర్శి ములుగు జిల్లా.**

## ఈ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా...?

- మధురనగర్ లో పెద్ద ఎత్తున నిర్మాణం




**నమస్తే భారత్ , రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23,** శంషాబాద్ లో నిబంధనలు విస్మరించి పలుచోట్ల భారీగా బహులంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న పట్టించుకునే వారే కరవయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో జీవో 111 నిబంధనలో ఉన్నప్పటికీ ఈ ఈ నిబంధనల ప్రకారం నివాసయోగ్యమైన ఇళ్లను మాత్రమే అంటే జి ప్లస్ టు వరకు మాత్రమే ఇళ్ల నిర్మాణం చేసుకోవచ్చు కానీ శంషాబాద్ లో మాత్రం బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నా అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధుల్లో స్పందన లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ జరుపుకుంటున్న ఈ నిర్మాణం మధురానగర్ లో అపూర్వ లాడ్జి పక్క రోడ్డులో పెద్ద ఎత్తున గత కొన్ని రోజులుగా నిర్మాణం చేపడుతున్న అటు అధికారులు ఇటు ప్రజాప్రతితులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తవిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఇంత పెద్ద నిర్మాణం చేపడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాని విషయం గా మారిందని ఇప్పటికైనా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకొని నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతున్నారు.

## మేము సైతం అంటూ ముందుకు వచ్చి సుమారు 250 మంది పేదలకు అల్పాహారం అందించే ఆకలి తీర్చిన ఆటో డ్రైవర్స్ యూనియన్ గవర్నమెంట్ హాస్పిటల్ అడ్డా

**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:**

లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ఈరోజు 60వ రోజు ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఆటో డ్రైవర్ యూనియన్ వారు సహృదయముతో స్పందించి 250 మంది పేదవాళ్లకు హాస్పటల్లోని పేషెంట్లకు వారి వద్ద ఉన్న సహాయాలకు ఇడ్లీ మరియు వడలు మంచి రుచికరమైన రెండు రకాల చట్నీలతో వారు స్వయంగా పాల్గొని అందించినారు ఈ యొక్క కార్యక్రమం భద్రాచలం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి రావు గారు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ గారు ప్రారంభించారు తిరుపతి రావు గారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆటో డ్రైవర్స్ పరిస్థితి చాలా అగమ్య గోచరంగా ఉండదని రోజు మొత్తం కష్టపడితే వాళ్ళు ఆటో ఫైనాన్స్ కట్టుకొని వారి కుటుంబ అవసరాలు తీర్చుకోవటమే కష్టతరమైన ఈ రోజుల్లో వారు కష్టాల్లో ఉన్న పేదవారికి అన్నదానం చేయాలనుకోటమే చాలా అభినందనీయమని అన్నారు. డాక్టర్ ముదిగొండ రామకృష్ణ మాట్లాడుతూ ఆటో వర్కర్స్ యూనియన్ ని స్ఫూర్తిగా తీసుకొని పట్టణంలోని వివిధ సంఘాలు వివిధ స్వచ్ఛంద సంస్థలు లైన్స్ క్లబ్ వారికి సహకారం అందిస్తే యొక్క మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం దీర్ఘకాలంగా కొనసాగించ టానికి వారికి సులభమవుతుందని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు కట్టా సత్తి పాల్ అధ్యక్షులు సతీష్ కుమార్ కార్యదర్శి నరేష్ బాబు ట్రెజరర్ మద్దుల మంగ బాబు మరియు ఆటో డ్రైవర్ లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ప్రధాన కార్యదర్శి మోర్తాల సిద్ధారెడ్డి లైన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ ట్రెజరర్ భరత్ కుమార్ మీల్స్ ఆన్ వీల్స్ టీం సభ్యులు జిందా పవన్ నరసింహ చారి మరియు ట్రాఫిక్ పోలీస్ వారు హాస్పటల్ సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్ఎస్‌లో ముగిసిన సీఎం కప్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌పోటీలు




**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 23 :** హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లో జరిగిన సీఎం కప్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్??? పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్స్?గా పురుషుల్లో ఖమ్మం జిల్లా మహిళల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు నిలిచాయి. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ రాష్ట్రస్థాయి పోటీలు సోమవారం జేఎన్ఎస్‌లో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు నిలయమైన హనుమకొండ జిల్లాను స్పోర్ట్స్??హబ్‌గా మార్చనున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సీఎం కప్ నిర్వహించినట్లు, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని క్రీడాకారులు హనుమకొండ విచ్చేసి తమ ప్రతిభను ప్రదర్శించడం సంతోషదాయకమన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్ మాట్లాడుతూ క్రీడాకారులు తమ నైపుణ్యాలు ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదికని, ప్రణాళికబద్ధమైన శిక్షణకు అంకితభావం క్రమశిక్షణ తోడైతే విజయాలు సొంతమవు తాయన్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోతు అశోక్‌కుమార్ మాట్లాడుతూ 33 జిల్లాల నుంచి 1600 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు.నెలరోజులుగా గ్రామస్థాయి మొదలు రాష్ట్రస్థాయి వరకు సీఎంకప్ పోటీలు విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం అతిథులు క్రీడాకారులకు జ్ఞాపికలు, విజేతలకు మెడల్స్?? ప్రధానం చేసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అథ్లెటిక్స్?అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, నిర్వహణ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు గట్టు మహేష్, కరీం, రాజేందర్, వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు, కోచ్‌లు, పాల్గొన్నారు

# పార్టీల పంచాయితీలకు జర్నలిస్టులను బలి చేస్తారా..?

- అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగాలి.
- టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ కేపి జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున హాజరైన జర్నలిస్టులు
- డిఆర్ఓ సంగీతకు వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు
- జీవో సవరణ అయ్యేంతవరకు జిల్లా అక్రిడియేషన్ కమిటీ వేయొద్దని డిపిఆర్ఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ
- జర్నలిస్టులకు సంఘీభావం తెలిపిన సిపిఐ నేత పానుగంటి పర్వతాలు






**నమస్తే భారత్ , రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23,** రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పంచాయతీలకు జర్నలిస్టులను బలి చేయొద్దు.. అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియను నిరంతరం చేపట్టాలి.. గుర్తింపు లేని జర్నలిజం ఎందుకు..? ఎవరిని ఇబ్బంది పెట్టేందుకు ఈ నిర్ణయం.. అంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపి) ప్రశ్నించారు. అక్రిడియేషన్ కార్డులలో కోత విధించడంపై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు శేరీబాయి గణేష్, సైదులు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు, కౌన్సిల్ సభ్యులు, సురేష్ ఎండి ఖాజా పాషా, జిల్లా నాయకులు సుదర్శన్, ఎలికట్ట శ్రీశైలం తదితరులు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉన్న ఒక్క గుర్తింపు కార్డును తొలగిస్తే ఇక వారికి ప్రయోజనం ఏముంటుందని? ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అర్హత లేని వారికి కార్డులు ఇవ్వమంటూ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు అర్హత ఉన్న వారిని సైతం పక్కన పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా 20 నుంచి 30 సంవత్సరాల పాటు పనిచేస్తున్న పాత్రికేయులు కూడా గందరగోళంలో పడ్డారని, తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి అర్హత ఉన్నవారికి అందజేయాలని కోరారు. లేదంటే ఊరుకునేది లేదని ఆందోళన మరింత పెద్దది అవుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఉన్న ప్రచండ యుద్ధాన్ని జర్నలిస్టులపై ప్రయోగించోదని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమస్యపై వెంటనే స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జీవోలు సవరించాలని లేదా రద్దు చేయాలని పాత విధానం ప్రకారమే అక్రీడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి డిఆర్ఓ సంగీతకు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం జిల్లా నాయకులతోపాటు డిపిఆర్ఓ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా అక్రిడియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటుకు ముందే ప్రభుత్వ నిబంధనలు సవరణ జరగాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పనుగంటి పర్వతాలు తదితరులు పెద్ద ఎత్తున జర్నలిస్టులకు సంఘీభావం తెలియజేస్తూ అక్రిడేషన్ కార్డులను వెంటనే రాతగల జర్నలిస్టులకు మంజూరు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు.

**భారీగా తరలిన జర్నలిస్టులు..**

అక్రేడియేషన్ కార్డులపై ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనకు షాద్ నగర్ మంచి భారీ ఎత్తున జర్నలిస్టులు తరలారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు జర్నలిస్ట్ కేపీ, టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాహనాలలో ఆందోళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. షాద్ నగర్ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, ఎలికట్ట శ్రీశైలం, రంగనాథ్, బూర్గుల రమేష్, మల్చలం రమేష్, నరసింహారెడ్డి, రాకేష్, సాయినాథ్ రెడ్డి, జగన్, రవితేజ, రాకేష్, దర్శనం శంకర్, జగన్, ధరంపాల్ సింగ్, షకీల్, రియాజ్, ఆవుల రమేష్, సిటీ కేబుల్ శివ, సికె న్యూస్ శేఖర్, కేశంపేట విలేకరులు నరేందర్, భాస్కర్, రాజశేఖర్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో కాంగ్రెస్ గుండాలు బిజెపి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి చేయడం దారుణం

**ప్రజా రంజక పాలన అంటూ ప్రజలపై దౌర్జన్యాలకు పాల్పడుతుంది**
**కాంగ్రెస్ పాలనను ప్రజలు చీదరించుకుంటున్నారు**
**భాజపా నాయకులు తోకల శ్రీనివాసరెడ్డి**





**నమస్తే భరత్ , రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23,** కాంగ్రెస్ గుండాలు కామారెడ్డిలో భాజపా ఆఫీస్ పై దాడి చేయడం దారుణమని హేయమైన చర్య అని మైలార్ దేవులపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో అరంగర్ చౌరస్తా వద్ద కామారెడ్డి లో కాంగ్రెస్ గుండాలు బిజెపి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి చేయడం పై నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామచంద్రరావుని అక్రమంగా అరెస్టు చేయడం పోలీస్ స్టేషన్కు తరలించడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని అన్నారు. ఈ సంఘటనలను నిరసిస్తూ ఆరంగర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని ప్రచారం చేయక పాలనని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తడవుగా అరెస్టులు చేస్తూ ఒక భయానక వాతావరణాన్ని సృష్టిస్తుందని అన్నారు. కామారెడ్డిలో బిజెపి ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అమానుష చర్య అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకొని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వైపు దృష్టిసారించాలని అన్నారు. భాజపా కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గన్నారు.

# ఐక్యమత్యంతోనే సత్తా చాటాలి : మోహనరావు, సాగర్

**పోదూరు, (నమస్తే భారత్), ఫిబ్రవరి- 23 :**

ఎస్సీలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నా.. కాలనీల సమస్యలు పరిష్కరించుకోవాలన్నా ఎస్సీల ఐక్యమత్యంతోనే సాధ్యమని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ పోదూరు ఎస్సీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కలిగితే మోహనరావు ఉపాధ్యక్షుడు కడిమి సాగర్ అన్నారు. పోదూరు కుమ్మరి గుంటలో కమిటీ ఉపాధ్యక్షుడు కడలి సాగర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, ఆయా సంఘాల పెద్దలు నాయకులు, గ్రామస్తులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష మోహన్ రావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికపై ఎస్సీల భాగస్వామ్యం ఉందన్నారు. ఇతర సామాజిక వర్గాల ప్రజలు ఎన్నిక విషయంలో ఎస్సీల సమస్యల పరిష్కారానికి ఎవరు ప్రాధాన్యత కల్పిస్తారో వారిని ఎన్నుకొని సత్తాను చాటాలన్నారు. ఉపాధ్యక్షుడు కడిమి సాగర్ మాట్లాడుతూ కుమ్మరి గుంట కాలనీని ఏ సర్పంచి, ఏ ఎంపీటీసీ సభ్యులు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. దీంతో దీర్ఘకాలిక సమస్యలు తిష్ట వేశాయని, తాగునీరు రహదారులు డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి బాబురావు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ సమస్య వేధిస్తుందన్నారు. మిగిలిన నాయకులు పెద్దలు మాట్లాడుతూ ఎస్సీల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో పోదూరు కమిటీ నాయకులు, సంఘ పెద్దలు, కుమ్మరి గుంట పెద్దలు, యూత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలకు అంతా సిద్ధం విద్యార్థులకు 5 నిమిషాల గ్రేస్ పీరియడ్

హైదరాబాద్ : మరో రెండు రోజుల్లో ఇంటర్మీడియట్? పరీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనికోసం ఇంటర్ బోర్డ్? అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్మీ డియట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఇంటర్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య వెల్లడించారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఉంటుందని, కానీ పరీక్షా సమయానికి గంట ముందుగా విద్యార్థులు పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులు : మొత్తం 9,97,075 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండగా, అందులో మొదటి సంవత్సరం 4,89,126 మంది, రెండో సంవత్సరం రెగ్యులర్? విద్యార్థులు 4,53,932 మంది పరీక్షలు రాస్తున్నట్లు వెల్లడించారు. రెండో సంవత్సరం ప్రైవేటు 54,017 మంది కలిపి మొత్తం 5,07,949 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని పేర్కొన్నారు. పరీక్షల సిబ్బంది ఇలా : ఇంటర్? పరీక్షల కోసం 1,495 ఎగ్జామి నేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు కృష్ణ ఆదిత్య వెల్లడించారు. చీఫ్



సూపరింటెండెంట్స్ 1,495 మంది, డిపార్ట్?మెంట్ ఆఫీసర్లు 1,495 మంది విధుల్లో ఉంటారని తెలిపారు. మొత్తం 28,500 మంది ఇన్విజిలేటర్లు, 75 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, 200 సిట్టింగ్ స్క్వాడ్స్ విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ అధికారులతో, పోలీస్ అధికారులు, పోస్ట్ ఆఫీస్ సిబ్బందితో కలిసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మెడికల్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు."ఇంటర్మీడియట్ పరీక్షలను ఈ నెల 25 నుంచి మార్చి 18 వరకు నిర్వహించనున్నాం. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులకు 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఉంటుంది. అయినా పరీక్షా సమయానికి గంట ముందుగా విద్యార్థులు ఎగ్జామ్? సెంటర్‌కు హాజరుకావాలి. ఆర్టీసీ అధికారులతో, పోలీస్ అధికారులు, పోస్ట్ ఆఫీస్ సిబ్బందితో కలిసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. ప్రతి పరీక్ష కేంద్రంలో మెడికల్ సదుపాయాలు కల్పిస్తు న్నాం." – కృష్ణ ఆదిత్య, ఇంటర్ బోర్డ్ సెక్రటరీవిధుల డియట్ పరీక్షల విధుల నుంచి ప్రాథమిక పాఠశాల (పీఎస్), ప్రాథమికోన్నత పాఠశాలల (యూపీ) ఉపాధ్యా యులకు మినాహాయింపు ఇవ్వాలని రాష్ట్ర గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ (టీజీ హెచ్ఎంఏ) ఫిబ్రవరి 22న ఓ ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం 2, 3 తరగ తుల విద్యార్థులకు ఎన్సీఆర్టీ ఎఫ్ఎల్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపింది. దీనితో పాటు పీటీఎం సమావేశాలు, ఇతర బాధ్యతలతో ఉపాధ్యాయులు తీరిక లేకుండా శ్రమిస్తున్నారని చెప్పింది. దీనిని దృష్టిలో ఉంచుకుని పీఎస్, యూపీఎస్ ఉపాధ్యాయులను ఇంటర్మీడియట్ పరీక్షల విధుల నుంచి , ప్రధాన కార్యదర్శులు రాజభా ను, హేమచంద్రుడు, పి.సత్యనారాయణ, చంద్రప్రకాశ్, మురళీకృష్ణ కోరారు.

# సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం 'ఖాకీ కిడ్స్ ' కార్యక్రమానికి శ్రీకారం

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు సైబర్ నేరాల నియంత్రణకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఖాకీ కిడ్స్? పేరిట కార్యక్రమాన్ని రూపొందించారు. దీని ఉద్దేశం ఏంటంటే రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు సైబర్ నేరాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ప్రజలను అప్రమత్తం చేయడం. సైబర్ నేరాలు జరిగే విధానం, ఓటీపీ మోసాలు సోషల్ మీడియాలపై అవగాహన కల్పిస్తున్నారు.జిల్లా పోలీసు శాఖ నూతన కార్యక్రమం : తాజాగా పాఠశాలలో విద్యార్థులు చిన్నప్పటి నుంచే రహదారి నిబంధనలు పాటించడం, అలాగే సోషల్ మీడియా ద్వారా చెడు మార్గాలు వైపు వెళ్లకుండా తదితర వాటిపై అవగాహన కల్పిస్తే రాబోయే కాలంలో మంచి పౌరస మాజ స్థాపన సాధ్యమవుతుందన్న ఆలోచనతో జిల్లా పోలీసు శాఖ మరో నూతన కార్యక్రమానికి ముందడుగేసింది. దీనికి ఎస్పీ అఖిల్ మహాజన్ ఖాకీ కిడ్స్ పేరిట కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టారు.పాఠశాల విద్యార్థులకు అవగాహన : రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసు శాఖ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇప్పటికే వివిధ కార్యక్రమాలను ఇప్పటికే అమలు చేస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తాజాగా ఖాకీ కిడ్స్ పేరిట మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పాఠశాలల విద్యార్థులతో సమావేశం నిర్వహించి సైబర్? క్రైమ్‌పై




అవగాహన కల్పించారు. హెల్మెట్? లేకుండా వాహనాలు నడపరాదని, పిల్లల తల్లిదండ్రులు వారికి తగిన జాగ్రత్తలు సూచించారు. దాని ద్వారా ప్రమాదాలు నివారించవచ్చాన్నారు. ఈ నేపథ్యంలో ఖాకీ కిడ్స్ గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 19 పోలీస్? స్టేషన్ ఒక్కొక్క కానిస్టేబుల్?కు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు తీసుకున్న కానిస్టేబుల్ వారంలో మూడు పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు పై అంశాలపై అవగాహన కల్పించనున్నారు. అంతేకాకుండా మైనర్లు వాహనాలు నడిపితే జరిగే నష్టాలను తెలియజేయనున్నారు. ప్రత్యేక బ్యాడ్జీ : సైబర్ నేరాల నివారణపై తల్లిదండ్రులు, ప్రమాదాల నియంత్రణ, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి వాటిని పాటించేలా చేసిన వారిని కొద్ది రోజులు గుర్తించనున్నారు. అలాంటి వారికి 'ఖాకీ కిడ్స్ పేరిట ప్రత్యేక బ్యాడ్జీలను ఎస్పీ బహుకరించారు.బాధ్యతలు ఇవే :రహదా రి నిబంధనలు పాటించనట్లయితే జరిగే ప్రమాదాలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అవాస్తవ ప్రకటనలు తదితరాలను వారిని వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులను ఖాకీ కిడ్స్?గా సిద్ధం చేయటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.తల్లిదండ్రులతో వెళ్లినప్పుడు హెల్మెట్ పెట్టుకోవడం, సీటు బెల్టు పెట్టుకోవటం, అతి వేగంగా వెళ్లకుండా నిరోధించడం, సైబర్? నేరాల బారిన పడకుండా ఉండేలా వారికి సూచనలు చేసేలా అవగాహన కల్పించనున్నారు.వీటి ద్వారా ప్రమాదాలు, సైబర్ మోసాల నియంత్రణతో పాటు భవిష్యత్తులో నియమ నిబంధనలకు అలవాటు పడేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. "ప్రమాదాల నియంత్రణ చర్యలు, రహదారి నిబంధనల, సైబర్ నేరాల వైపు వెళ్లకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చిన్నప్పటి నుంచే పిల్లలకు అవగాహన ఉంటే రహదారి మరణాలు, సైబర్ నేరాలను పకడ్బందీగా నియంత్రించవచ్చు. ఇలా చేయడం వల్ల గత రెండు, మూడేళ్లలో మంచి ఫలితాలు వస్తాయి." – ఎస్పీ అఖిల్ మహాజన్

# 154 శాతం పెరిగిన ట్రాఫిక్ చలాన్ల ఆదాయం ప్రజాపాలన కాదు, పెనాల్టీ పాలన అంటూ బండి సంజయ్ ట్వీట్

హైదరాబాద్ : తెలంగాణలో ట్రాఫిక్ చలాన్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెరిగినట్లు లెక్కలు వెల్లడి కావడంతో.. రేవంత్ రెడ్డి సర్కార్‌పై.. బీజేపీ నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరో పణలు గుప్పించారు. ఇది ప్రజా పాలననా.. పెనాల్టీ పాలననా అంటూ తీవ్రంగా ఫైర్ అయ్యారు. కేవలం ఒక సంవత్సర కాలం లోనే ట్రాఫిక్ చలాన్ల వసూళ్లు 154 శాతం పెరగడం పట్ల కేంద్ర మంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతేడాది ట్రాఫిక్ చలాన్ల ద్వారా సర్కారుకు రూ.108.33 కోట్ల ఆదాయం సమకూరగా.. అది ఈ ఏడాది ఏకంగా రూ. 275.05 కోట్లకు పెరగడంపై రేవంత్ రెడ్డి సర్కార్‌ను బండి సంజయ్ ప్రశ్నించారు.ఈ లెక్కలు చూస్తుంటే గత ఏడాది కాలంలోనే ట్రాఫిక్ జరిమానాల ద్వారా రాష్ట్ర ప్రభు త్వానికి వచ్చే ఆదాయం 154 శాతం అంటే దాదాపు 2.5 రెట్లు పెరిగినట్లు ఆయన లెక్కలతో సహా వెల్లడించారు. ఇక ప్రజల నుంచి ఫైన్ల రూపంలో



భారీగా డబ్బులు వసూలు చేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం.. వారికి సరైన సౌకర్యాలు కల్పిస్తుందా అని రేవ ంత్ రెడ్డి ప్రశ్నించారు. చలాన్ల ద్వారా భారీగా ఆదాయం పెరిగిన ప్పుడు.. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు కూడా అదే స్థాయిలో మెరుగు పడ్డాయా అని నిలదీశారు.రోడ్లపై గుంతలు లేకుండా చేశారా.. ట్రాఫిక్ ఏమైనా తగ్గిందా అని అన్నారు. ప్రజలకు, వాహన దారులకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండానే.. కేవలం ట్రాఫిక్ చలాన్లు వేసి.. వారి నుంచి డబ్బులు మాత్రమే వసూలు చేయడంపై దృష్టి పెట్టడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని సామాన్య ప్రజలను రేవంత్ రెడ్డి సర్కార్ ఒక వాకింగ్ ఏటీఎం లాగా వాడుకుంటోందని ఆరోపించారు.మరోవైపు.. ప్రజల వాహనాలపై పడిన ట్రాఫిక్ చలాన్‌లను నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ల నుంచే ఆటో డెబిట్ చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనను బండి సంజయ్ తీవ్రంగా తప్పు పట్టారు. మొదట జరిమానాలను పెంచారని.. ఆ తర్వాత ట్రాఫిక్ పోలీసులకు టార్గెట్లు పెట్టి మరీ చలాన్లు వేయించారని.. ఇక ఇప్పుడు నేరుగా ప్రజల ఖాతాల నుంచి డబ్బులు కట్ చేయాలని చూడటం ఆటోమేటెడ్ దోపిడీలా ఉందని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ అన్ని నిర్ణయాలను రేవంత్ సర్కార్ పునరాలోచించుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# అమ్మాయిలూ జాగ్రత్త పెళ్లి పీటలు ఎక్కేవరకు అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్ : పెళ్లి పేరుతో మోసాలు జరుగుతున్నాయని.. అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ అమ్మాయిలను హెచ్చరించారు. కొందరు కేటుగాళ్లు పక్కాగా స్కెచ్ వేసి డబ్బుల కోసం మోసాలకు పాల్పడుతున్నారని.. అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలంటున్నారు. పెద్దలు కుదిర్చిన సంబంధం అయినా సరే మాయగాళ్లు మోసాలు చేస్తున్నారని అలాంటి వారితో అలర్ట్‌గా ఉండాలంటూ ట్విట్టర్ ఎక్స్ వేదికగా ప్రకటన విడుదల చేశారు.'హైదరాబాద్‌లో పెళ్లి పేరుతో జరుగుతున్న మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం ప్రేమ పేరుతోనే కాదు, పెద్దలు కుదిర్చిన సంబంధాల మాటున కూడా కొందరు నయవంచకులు యువతులను మోసం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలపై ఇటీవల హైదరాబాద్ షీ టీమ్స్‌కు ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి.ముందుగా సంప్రదాయబద్ధంగా పెళ్లి చూపులు, ఆపై ఎంగేజ్‌మెంట్ జరిపించుకుంటున్నారు. పెళ్లి ఖాయమైంది కదా అనే చనువుతో యువతులకు దగ్గరవుతున్నారు. ఎలాగూ పెళ్ళే కదా.. ఇప్పుడైతే ఏంటి? అని మాయమాటలు చెప్పి, ఎమోషనల్





బ్లాక్ మెయిల్ చేసి ఒత్తిడితో శారీరకంగా లోబచుకుంటున్నారు. తీరా తమ కోరిక తీరాక అసలు రంగు బయటపెడుతున్నారు. పెళ్లి పీటలు ఎక్కాలంటే తమకు భారీగా డబ్బు కావాలని, అదనపు కట్నం ఇస్తేనే తాళి కడతామని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెళ్లి రద్దు చేసుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారు.నిశ్చతార్థం జరిగిపోవడం, బంధుమిత్రులందరికీ తెలిసిపోవడంతో ఇప్పుడు పెళ్లి ఆగిపోతే సమాజంలో తమ పరువు ఎక్కడ పోతుందోనన్న భయంతో చాలామంది యువతులు, వారి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసేందుకు వెనుకడుగు వేస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న కేటుగాళ్లు, అడిగినంత డబ్బు ఇవ్వాలంటూ వేధిస్తున్నారు. పరువు పోతుందని భయపడి మౌనంగా ఉంటే, జీవితాంతం నరకం అనుభవించాల్సి వస్తుంది. నిశ్చితార్థం అయినా సరే, పెళ్లి పీటలు ఎక్కేవరకు అప్రమత్తంగా ఉండాలి. పెద్దలు కుదిర్చిన సంబంధమే కదా అని గుడ్డిగా నమ్మొద్దు. అబ్బాయి ప్రవర్తన, స్నేహితులు, అలవాట్లపై ఆరా తీయండి. పెళ్లికి ముందే ఏకాంతంగా కలవడానికి, శారీరక సంబంధానికి ఒత్తిడి చేస్తే కచ్చితంగా అనుమానించండి, ధైర్యంగా తిరస్కరించండి. డబ్బు డిమాండ్ చేసినా.. బ్లాక్ మెయిల్ చేసినా భయపడవద్దు. ఫిర్యాదు చేయండి. మోసగాళ్ల చేతిలో చిక్కుకున్న వారు ఎలాంటి భయం లేకుండా ముందుకు రావాలి. మీ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. వెంటనే హైదరాబాద్ షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 9490616555కు గానీ, డయల్ 100కు గానీ కాల్ చేయండి.' అని సజ్జనార్ ఆడ పిల్లలకు సూచించారు.

# గాంధీ విగ్రహం రూ.5000 కోట్ల కాంట్రాక్ట్ ఇస్తే చేస్తానంటున్న ఎంవీ రమణా రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5000 కోట్లతో మూసీ నది ఒడ్డున దేశంలోనే ఎత్తైన గాంధీ విగ్రహాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. భారీ గాంధీ విగ్రహం పెట్టాలన్నరేవంత్ ప్రభుత్వం నిర్ణయం పట్ల ప్రజల నుండి , ప్రజా సంఘాల నుండి, పర్యావరణవేత్తల నుండి, రాజకీయ పార్టీల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తున్నా లెక్కచేయడం లేదు. ప్రజాభిప్రాయాలకు వ్యతిరేకంగా మూసీ సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి తీరుపై మూసీ బాధితులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఓ వైపు మాకు నిలువనీడ లేకుండా చేస్తున్నారని మూసీ బాధితులు కన్నీరు పెడుతుంటే.. మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్‌లో ఇల్లు కోల్పోతున్న, తెలంగాణ




తల్లి విగ్రహాన్ని మార్పు చేసిన నిర్మాత ఎం.వీ రమణా రెడ్డి మాటలు మాత్రం ఇవేం పట్టనట్టుగా ఉన్నాయి. ఒకవేళ ప్రభుత్వం నన్నడిగితే తప్పకుండా ఒక ఉన్నతమైనట్వంటి శిల్పాన్ని ప్రపంచం ఆశ్చర్యపోయేలా తీర్చిదిద్దే బాధ్యత నాది. తప్పకుండా నేనా పని చేస్తా.. కానీ ఇప్పటివరకు నన్ను ఎవరు స్పందించలేదు. రూ.5000 కోట్ల గాంధీ విగ్రహం కాంట్రాక్ట్ నాకు ఇస్తే చేస్తా. కానీ ప్రభుత్వం నుండి ఇప్పటివరకూ నన్ను ఇంకా ఎవరూ అడగలేదన్నాడు.కాగా కష్టపడి సంపాదించిన సొమ్ముతో, బ్యాంకులో లోన్లు తీసుకొని ఎంతో ఇష్టంతో ఇల్లు కట్టుకుంటే.. అది కూల్చేస్తే మేమెలా బ్రతికేది..? మేము తీసుకున్న బ్యాంకు లోన్లు కూడా తీరిపోలేదు, మేమెలా బ్రతకాలి..

# కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి అస్వస్థత

కామారెడ్డి, ఫిబ్రవరి 23:
కామారెడ్డి ఎమ్మెల్యే కె.వెంకట రమణా రెడ్డి(సోమవారం) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత రెండు మూడు రోజులుగా కామారెడ్డిలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాల ఒత్తిడి నేపథ్యంలో ఆయన జ్వరంతో బాధపడు తున్నారు. ప్రస్తుతం ఆయన పోలీసుల బందోబస్తు నడుమ గృహ నిర్భంధంలో ఉండగా.. డాక్టర్లు ఆయన ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షలు చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలో భూ



వివాదానికి సంబంధించి జరుగుతున్న గొడవ.. సవాళ్లు, ప్రతి సవాళ్లకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే ఆరోగ్యంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు. మరికొన్ని రోజుల పాటు ఆయనకు విశ్రాంతి అవసరమని సూచించారు.

# హైదరాబాద్‌లో స్పెషల్ పోలీస్ ఉద్యోగాలు

హైదరాబాద్ : నగర పరిధిలో స్పెషల్ పోలీస్ ఆఫీసర్ ఉద్యోగాలకు పోలీస్ శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. తాత్కాలిక ప్రాతిపదికన మొత్తం 138 మంది స్పెషల్ పోలీస్ ఆఫీసర్లను నియమించేందుకు చర్యలు చేపట్టింది. అయితే ఈ స్పెషల్ పోలీస్ ఆఫీసర్లకు నెలకు రూ.26 వేల వేతనం




అందించనున్నారు. రిటైర్డ్ పోలీస్ సిబ్బంది, మాజీ సైనికులు, మాజీ పారామిలిటరీ దళాల్లో పనిచేసిన వారు మాత్రమే అర్హులు అని తెలిపింది. రాతపరీక్ష లేకుండా.. విద్యార్హతలు, స్థానికత, ఉద్యోగ అనుభవం ఆధారంగా నేరుగా ఉద్యోగం ఇవ్వనున్నట్లు స్పష్టం చేసింది.ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి నివాస ధృవపత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ శాఖ తెలిపింది. దరఖాస్తులను సమర్పించేందుకు చివరి తేదీ మార్చి 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు అని ప్రకటించింది.ఇక ఈ హైదరాబాద్ సిటీ స్పెషల్ పోలీస్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల్లో మాజీ సైనికులకు వయసు పరిమితి.. 2026 జనవరి 31వ తేదీ నాటికి 58 సంవత్సరాల కంటే తక్కువ ఉండాలి. అలాగే గత 2 ఏళ్లలో తమ ఉద్యోగాల నుంచి విరమణ చేసి ఉండాలి. ఇక మాజీ పారామిలిటరీ, రిటైర్డ్ పోలీసు సిబ్బందికి 62 సంవత్సరాల వరకు గరిష్ట వయోపరిమితిని విధించారు.

# ఆదిలాబాద్‌లో ఘోర ప్రమాదం.. వాగులో పడిపోయిన ఆర్టీసీ బస్సు



ఆదిలాబాద్ జిల్లా : ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ఆర్టీసీ బస్సు అదుపుతప్పి వాగులో పడిపోయింది. ఈ ఘటన ఉట్నూరు మం డలం శ్యామ్‌పూర్ గ్రామం వద్ద చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉదయం ఆదిలాబాద్ బయల్దేరింది. శ్యామ్‌పూర్ వద్దకు చేరుకోగానే.. అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొట్టి వాగులో పడిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులోని డ్రైవర్, కండక్టర్‌తో పాటు 30 మందికి ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. బస్సు వాగులోకి దూసుకెళ్లగానే.. ప్రయా ణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. రోడ్డుపై వెళ్లే మిగతా ప్రయాణికులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ఆ తర్వాత పోలీసులకు, 108 సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రయాణికులను బయటకు తీసుకొచ్చారు. బస్సులు అద్దాలు పగులగొట్టి కిటికీల ద్వారా బయటకు తీసుకొచ్చి 108 వాహనాల్లో చికిత్స నిమిత్తం ఉట్నూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాయపడిన వారికి చికిత్స అందుతుండగా.. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా డాక్టర్లు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం వారిని ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదానికి డ్రైవర్ నిద్రమత్తే కారణమా..? లేక సాంకేతిక లోపమా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ ముమ్మరం చేశారు.మంచిర్యా లలోనూ మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్లో డిప్యూటీ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న ఎండీ నసీరుద్దీన్ అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆయన కూతురు, మనవరాలితో పాటు కారు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. ఇస్లాంపురకు చెందిన నసీరుద్దీన్ నిర్మల్‌లో తన కూతురు నేహా షరీన్, ఇరా హరీన్‌లను కారులో ఎక్కించుకొని మంచిర్యాల బయల్దేరారు. కడెం మండలం దోస్తునగర్ వద్దకు చేరుకోగానే.. వారు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో ముందు సీట్లో కూర్చున్న నసీరుద్దీన్ తీవ్రంగా గాయపడి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. నేహా షరీన్, ఇరా హరీన్, డ్రైవర్ బిలాలుద్దీన్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేస నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

# బీసీలకు 80శాతం సబ్సిడీతో 20లక్షల రుణమివ్వాలి

బర్కత్‌పుర: బీసీ కార్పొరేషన్ ద్వారా ఒక్కో బీసీ కుటుంబానికి 80శాతం సబ్సిడీతో రూ.20లక్షల రుణాలు ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 23న జరిగే క్యాబినెట్ సమావేశంలో రుణాలపై నిర్ణయం తీసుకోవాలని, వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయి ంచాలన్నారు. బీసీ కార్పొరేషన్‌కు రూ.13 వేల కోట్లు, 21 బీసీ కులాల ఫెడరేషన్లకు రూ.8 వేల కోట్లు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు రూ.8,500 కోట్లు తక్షణమే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా



ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్‌కుమార్ అధ్యక్షతన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పగిళ్ల సతీష్ సమన్వయంతో కోర్‌కమిటీ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా కృష్ణయ్య హాజరై ప్రసంగించారు. వచ్చే బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం రూ.25 వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కల్తీ పాల ఘటన.. ఉన్నతాధికారులతో మాట్లాడిన ఆరోగ్యశాఖ మంత్రి



**తూర్పుగోదావరి, ఫిబ్రవరి 23:** రాజమహేంద్రవరంలో చోటుచేసుకున్న కల్తీ పాల ఘటనపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పాలు, నూనెలు, ఇతర వాటి సేకరణ ఎంతవరకు జరిగింది? ఫలితాలు ఎలా ఉన్నాయి? అని అడిగి తెలుసుకున్నారు. నమూనాల సేకరణ, ఫలితాల పరిస్థితి ఏమిటి? అని అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కల్తీ పాల బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.వ్యాపారి నుంచి సేకరించిన పాలు, పాల ఉత్పత్తుల నమూనాలను ప్రయోగశాలలకు పంపించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఫలితాలొచ్చేందుకు 72 గంటల వరకు సమయం పడుతుందని తెలిపారు. ఆసుపత్రుల్లో ఉన్న వారి నుంచి కూడా రక్త నమూనాలు సేకరించి పరీక్షిస్తున్నట్లు చెప్పారు. ఆసుపత్రుల్లో ఉన్న బాధితుల నివాస పరిసర ప్రాంతాల వారి ఆరోగ్య వివరాలనూ సేకరిస్తున్నామన్నారు.కాగా.. మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ అమరావతి నుంచి రాజమహేంద్రవరం బయల్దేరారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్(ఐపీఎం) డైరెక్టర్ నీలకంఠారెడ్డి ఇప్పటికే రాజమహేంద్రవరం వెళ్లారు. పాల వినియోగంపై బాధిత కుటుంబాల వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లతో నమూనాల సేకరణ, తదుపరి చర్యలపై సమీక్షించారు.

# హెరిటేజ్‌పై ఫేక్ ప్రచారం జగన్ అండ్ కో పై మంత్రి లోకేశ్ ధ్వజం



**అమరావతి, ఫిబ్రవరి 23:** రాష్ట్ర మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ హెరిటేజ్‌పై ఫేక్ ప్రచారం చేశారని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందపూరు డెయిరీకి హెరిటేజ్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కానీ బొత్స ఇంద్రపూర్ డెయిరీకి.. హెరిటేజ్ కో కంపెనీ అని అసత్య ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. అంత సీనియర్ నేతకు కో కంపెనీ అనే పదం ఉండదనే విషయం తెలియదా? అని నిలదీశారు. ఆయన ఇప్పటికైనా ఇందపూరు డెయిరీ హెరిటేజ్ కో ప్యాకర్ మాత్రమేనని తెలుసుకోవాలని చెప్పుకొచ్చారు. హెరిటేజ్ లిస్టెడ్ కంపెనీ అని.. తమ మీద సెబీకి కూడా జగన్ అండ్ కో ఫిర్యాదు చేశారని ప్రస్తావించారు.జగన్‌కి క్రికెట్ మ్యాచ్ టికెట్ కూడా తీసుకుంటా..వాటికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఇచ్చారా? నిరూపించారా.? అని వైసీపీ నేతలపై మంత్రి లోకేశ్ ప్రశ్నల వర్షం కురిపించారు. కిలో నెయ్యి రూ.360లకు ఎక్కడ దొరుకుతుందో నిరుపించాలని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. కిలో రూ.360లకు దొరుకుతుంటే అది కల్తీ నెయ్యి మాత్రమే అవుతుందని చెప్పుకొచ్చారు. మామూలుగా మార్కెట్‌లో కిలో నెయ్యి రూ.1000ల పైన ఉందని తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లలో సాక్షి, భారతి సిమెంట్స్‌కు ప్రభుత్వం నుంచి రూ.1000 కోట్ల లబ్ధి పొందారని ఆరోపించారు. తాము ఇన్ని సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి తీసుకోలేదని స్పష్టం చేశారు. క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా ఫైనల్స్‌కు వెళ్తే ఆ మ్యాచ్ చూసేందుకు తప్పనిసరిగా వెళ్తానని తెలిపారు. అవసరమైతే జగన్ రెడ్డి వస్తానంటే ఆయనకు కూడా తానే టికెట్ తీసుకుంటానన్నారు. సభను ఎందుకు అడ్డుకుంటారు..శాసనమండలి సజావుగా జరగాలనుకున్న వైసీపీ సభ్యులు.. నాలుగు రోజులుగా ఎందుకు అడ్డుకుంటారని లోకేశ్ ప్రశ్నించారు. ఇప్పుడు బడ్జెట్ మీద చర్చ కావాలని శాసనమండలిలో వైసీపీ సభ్యులు అడగటం ఏమిటని నిలదీశారు. ఈ విషయం శాసనమండలి సమావేశాలను అడ్డుకున్నప్పుడు వైసీపీ సభ్యులకు తెలియదా? అని నిలదీశారు.ఎన్నికల్లో మెజారిటీ రావాలి..తెలుగుదేశంలో జూనియర్లు, సీనియర్ల మధ్య పూర్తి సమన్వయం ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. టీడీపీలో తనతో సహా అందరూ నేతలకు కూడా ఎన్నికల్లో మెజారిటీ రావాలని సూచించారు. అప్పుడు మాత్రమే మనం పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకోగలమని దిశానిర్దేశం చేశారు. యువగళం సమయంలో తాను అందరినీ కలిసేవాడినని.. రెండేళ్ల గ్యాప్ వచ్చిందని ప్రస్తావించారు. అందుకే మళ్లీ నేతలు, వారి కుటుంబ సభ్యులతో భేటీ అవుతున్నానని తెలిపారు. అక్కడ రాజకీయాలు చర్చించడం లేదని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

## ఉగాదికి జాబ్ క్యాలెండర్.. జాబితాలోనే డీఎస్సీ పోస్టులు!



**అమరావతి, ఫిబ్రవరి 23:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల్లో భాగంగా 8వ రోజు ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలోని విద్యావ్యవస్థ, నిరుద్యోగుల సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు.జాబ్ క్యాలెండర్, డీఎస్సీపై ప్రకటనరాష్ట్రంలోని నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న జాబ్ క్యాలెండర్‌ను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేస్తామని మంత్రి లోకేశ్ ప్రకటించారు. విశేషమేమిటంటే, ఈ జాబ్ క్యాలెండర్‌లోనే పోస్టులను కూడా చేర్చనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇది ఉపాధ్యాయ వృత్తిని ఆశించే వేలాది మంది అభ్యర్థులకు పెద్ద ఊరటనిచ్చే అంశం.కేజీబీవీ పాఠశాలలపై చర్చగాంధీ బాలికా విద్యాలయా పనితీరుపై ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, ఎమ్మెల్యే మురళీ మోహన్ పలు అంశాలను ప్రస్తావించారు. ఏపీలో కేజీబీవీ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతితో పాటు ఇంటర్మీడియట్ కూడా అందిస్తున్నారని, ఇక్కడ పనిచేస్తున్న వారికి ఎంటిఎస్ అమలు చేయా లని, రెగ్యులర్ ప్రిన్సిపాళ్లను నియమించాలని కోరారు.దీనికి మంత్రి నారా లోకేశ్ సమాధా నమిస్తూ.. ఇతర రాష్ట్రాల కంటే ఏపీలో కేజీబీవీలకు ఎక్కువ డిమాండ్ ఉందని, అడ్మిషన్ల కోసం తీవ్రమైన పోటీ నెలకొందని తెలిపారు. జీతాల పెంపుదలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని, కేంద్రం సహకారం అందిస్తే మరిన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారుపాలిటెక్నిక్, ఐటీఐ విద్య విద్యలో ఇంజనీరింగ్‌తో పాటు పాలిటెక్నిక్, ఐటీఐల ప్రాధాన్యాన్ని మంత్రి వివరించారు. ఉత్తరాంధ్రలో ఏర్పడుతున్న పారిశ్రామిక ఎకో సిస్టమ్‌కు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విజయనగరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మరమ్మతులను 'క్లస్టర్ బేస్డ్ అప్రోచ్' ద్వారా వచ్చే ఏడాదిలోగా పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు.

## ముగిసిన బీఏసీ సమావేశం.. కీలక నిర్ణయాలివే





**అమరావతి, ఫిబ్రవరి 23:** ఏపీ శాసనమండలి బీఏసీ సమావేశం (సోమవారం) జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీ కాసేపటి క్రితమే ముగిసింది. (మంగళవారం) హోంశాఖపై మండలిలో చర్చ జరగనుంది. రేపు (బుధవారం) శాసనమండలిలో వ్యవసాయ శాఖపై చర్చ జరగనుంది. ఈ నెల 26వ తేదీన మండలిలో టీటీడీ లడ్డూలో నెయ్యి కల్తీపై చర్చించనున్నారు. ఈ నెల 28వ తేదీన మండలికి సెలవు ప్రకటించగా, తిరిగి 4వ తేదీన శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ప్రతిప క్షనేత బొత్ససత్యనారాయణ కల్పించుకొని.. అధికార పక్షం బీఏసీ సమావేశంలో ఒకటి చెప్పి సభలో ఇంకొకటి చెబుతున్నారని వ్యాఖ్యానించారు.తాము సభలో, బయటా ఒకటే చెబుతున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శాసనమండలితో పాటూ సభ బయట కూడా నెయ్యి కల్తీపై చర్చకు రెడీగా ఉన్నామని అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు కూడా.. సభలో కల్తీ నెయ్యిపై వంద రోజులైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారన్నారు. తాము అసెంబ్లీలో, శాసనమండలిలో కూడా కల్తీ నెయ్యిపై చర్చ పెడతామని మొదటి రోజే చెప్పామని ప్రస్తావించారు. బడ్జెట్‌పై చర్చ పెట్టాలని ప్రతిపక్షనేత బొత్ససత్యనారాయణ పట్టుబట్టారు. పూటగడవని పేదవారిని ఎలా పైకి తీసుకురావాలో అందరూ ఆలోచించాలి. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించారు. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే పేదరికం ఉండరాదు. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా కూటమికి 94 శాతం విజయం కట్టబెట్టారు. బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కమిషన్ వేశాం. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే సమయానికి రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.ఆ ఘనత ఎన్డీఏదే..బీసీ జాబితాలోని కొన్ని వర్గాలను ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్లను కూడా పరిశీలిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. 'ఎస్సీ వర్గీకరణ తెచ్చి.. ఆ దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కింది. గిరిజనుల కోసం తెచ్చిన జీఓఎంఎస్ నంబర్-3ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ విషయంపై ఏం చేయాలో గిరిజన సంఘాల నుంచి అభిప్రాయలు సేకరించి ముందుకెళ్తాం. మైనార్టీ వర్గాలకు కూటమి ప్రభుత్వం రక్షణ కల్పించింది' అని సీఎం చెప్పారు.ఇప్పటికే బడ్జెట్‌పై చర్చ పూర్తి అయిందని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు ప్రజా సమస్యలను గాలికొదిలి, రాజకీయ ప్రయోజనాల అంశాన్ని ఎంచుకొన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ఫైర్ అయ్యారు. లడ్డూలో కల్తీ నెయ్యి అంశంపై నాలుగు రోజులు వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని వ్యాఖ్యానించారు. కల్తీ నెయ్యిపై తాము చర్చకు సిద్ధమని పలుమార్లు చెప్పినప్పటికీ వైసీపీ సభ్యులు ఎందుకు పట్టించుకోలేదని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు.

## తమిళనాడు ఎస్ఐఆర్ తుది జాబితా విడుదల.. 74 లక్షల మంది ఓటర్ల తొలగింపు




**చెన్నై:** తమిళనాడు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తికావడంతో తుది జాబితాను ఎన్నికల సంఘం సోమవారం నాడు విడుదల చేసింది. సవరించిన జాబితా కింద రాష్ట్రంలోని 74 లక్షల మందిని ఓటర్ల జాబితా నుంచి ఈసీ తొలగించింది. మొత్తం 5.67 కోట్ల మంది ఓటర్ల బాజితాలో చోటుచేసుకు న్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు ముందు 6.41 కోట్ల మంది రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు. సోమవారంనాడు చెన్నైలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తమిళనాడు చీఫ్ ఎలక్షన్ అధికారి అర్చనా పట్నాయక్ ఈ జాబితాను విడుదల చేశారు.తాజా జాబితాలో 5.67 కోట్ల మంది ఓటర్లు నమోదు కాగా, వీరిలో 2.77 కోట్ల మంది పురుషులు, 2.89 కోట్ల మంది మహిళలు 7,617 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. క్లెయిమ్‌లు, అబ్జెక్షన్ పీరియడ్‌లో దాఖలు చేసిన దరఖాస్తులను సమీక్షించి మార్పులు చేసినట్టు ఎన్నికల కమిషన్ తెలిపింది. 2025 డిసెంబర్ 19 నుంచి 2026 జనవరి 30 వరకూ ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించాల్సిందిగా 4.38 లక్షల అప్లికేషన్లు వచ్చాయని, వీటిలో 4.23 లక్షల ఎంట్రీలను వెరిఫికేషన్ అనంతరం తుది ఓటర్ల జాబితా నుంచి తొలగించామని పేర్కొంది.కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఈ వేసవి సీజన్‌లోనే జరగనున్నాయి. కేరళ, పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అస్సాం ఎన్నికలు కూడా ఇదే పీరియడ్‌లో జరగాల్సి ఉన్నాయి.

## కల్తీపాల బాధ్యులను వదిలేది లేదు: సీఎం చంద్రబాబు

**అమరావతి, ఫిబ్రవరి 23:** రాజమండ్రి కల్తీ పాల ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. కల్తీ పాల ఘటన బాధాకరమన్నారు. ఈ ఘటనలో నలుగురు చనిపోగా.. ఇద్దరు వెంటిలేటర్‌పై ఉన్నారని ఆయన తెలిపారు. మరో 8 మందికి చికిత్స కొనసాగుతోందని చెప్పారు. మృతులు కృష్ణవేణి, రాధాకృష్ణ, శేషగిరిరావు, రమణిల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.పాలతోనే డయాలసిస్ సమస్య వచ్చిందన్నారు. కల్తీ పాల బాధ్యులను వదిలేది లేదని తేల్చి చెప్పారు. పాల వ్యాపారి నాగేశ్వరరావును అరెస్ట్ చేశామని చెప్పారు. కల్తీ చేస్తే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దోషులపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. కల్తీ పాల మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని వెల్లడించారు. కొద్దిసేపటి క్రితం రాజమండ్రిలో అనూరియా వ్యాధి మరణాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఘటనపై అధికారుల ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్యసాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కాగా, రాజమహేంద్రవరంలోని లాలాచెరువు సమీపంలోని చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాల్లో ఫిబ్రవరి 15 నుంచి పలు వురు.. వాంతులు, మూత్ర విసర్జన కాకపోవడం, కడుపు ఉబ్బరం తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ఈ రకమైన కారణా లతో 14 మంది నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో కృష్ణవేణి, రాధాకృష్ణ, శేషగిరిరావు, రమణి మృతి చెందారు.

## దర్శన క్యూలైన్‌లో పాము కాటు ప్రచారం అవాస్తవం : టీటీడీ



**తిరుమల :** తిరుమలలో దర్శన క్యూలైన్ లో మహిళా భక్తురాలికి పాము కాటు) అని ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తమని టీటీడీ( వెల్లడించింది. తెలంగాణలోని వరంగల్ జిల్లాకు చెందిన శరత్ బాబు, మౌనిక దంపతులు ఆదివారం రాత్రి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు ( వచ్చారని వివరించారు.ఈ నేపథ్యంలో ట్యాక్సీలో మ్యూజియం సమీపాన ఉన్న ఆర్.బి.సెంటర్ పార్కింగ్ ఏరియాకు చేరుకోగానే మౌనిక తన పాదాలకు పసుపు రాసుకునేందుకు చీకటిలో పక్కనే ఉన్న స్థలంలోకి వెళ్లిందన్నారు. ఈ క్రమంలో కాలుపై స్పర్శ తగలడంతో భయపడి భర్త శరత్ వివరించగా ఆ ప్రాంతాన్ని పరిశీలించగా చిన్న పాము కనిపించిందన్నారు.వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం అందించడంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రికి తరలించారని, వైద్యులు పరీక్షలు నిర్వహించి ఎలాంటి పాము కాటు లేదని నిర్ధారించారని వివరించారు. అయినప్పటికీ మహిళా భక్తురాలి ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు ఎలాంటి సమస్య లేదని నిర్ధారించారని వెల్లడించారు. ఆ పాము కూడా విషపూరితం కాదని విచారణలో తేలిందన్నారు. సోమవారం ఉదయం దంపతులు క్షేమంగా శ్రీవారిని దర్శించుకున్నారని తెలిపారు.భక్తులు తమ భద్రత దృష్ట్యా టీటీడీ నిర్దేశించిన ప్రాంతాల నుంచి మాత్రమే క్యూలైన్లలోకి వెళ్లాలని, తిరుమల పరిసరాల్లోని నిషేధిత అటవీ ప్రాంతాల్లో సంచరించవద్దని టీటీడీ భక్తులకు విజ్ఞప్తి చేసింది .

## తిరుమల లడ్డూ అంశం అసెంబ్లీలో కీలక చర్చ



**అమరావతి, ఫిబ్రవరి 23:** తిరుమల శ్రీవారి ప్రసాదం తయారీలో నెయ్యి బదులు రసాయనాల మిశ్రమం వినియోగంపై అసెంబ్లీ సాక్షిగా చర్చించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం అసెంబ్లీలో ఈ అంశంపై నాలుగు గంటలపాటు చర్చించాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. అందుకోసం మంగళవారం ఉదయం ప్రశ్నోత్తరాల సమయం అనంతరం జీరో అవర్‌ను రద్దు చేసింది. రేపు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు నెయ్యి కల్తీపై చర్చించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఉదయం10.30 గంటల నుంచి నెయ్యి కల్తీ పై కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన 10 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో మాట్లాడించనున్నారు. ఇక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఆ కారణంగా ఆయన సోమవారం అసెంబ్లీకి హాజరుకాలేదు. రేపటి సభలో లడ్డూ కల్తీ నెయ్యి అంశంపై డిప్యూటీ సీఎం పవన్ ఈ చర్చలో పాల్గొనే అవకాశం ఉంది. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటల నుంచి కల్తీ నెయ్యిపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేయనున్నారు.మరోవైపు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిబంధనలు మరింత కఠినతరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిబంధనలు ప్రకారం అన్యమతస్థులు శ్రీవారి దర్శనం చేసుకోవాలంటే.. డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధనను ఇకపై తప్పనిసరిగా అమలు చేయాలంటూ ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వనుంది. అమృతసర్‌లో స్వర్ణ దేవాలయానికి ఉన్న ప్రత్యేక చట్టం వలే టీటీడీకు సైతం చట్టం తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ స్వర్ణ దేవాలయానికి ఉన్న ప్రత్యేక చట్టం ద్వారా తప్పు చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే అధికారం ఉంది. ఇదే తరహా చట్టాన్ని టీటీడీకి కూడా తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో స్వర్ణ దేవాలయం చట్టాన్ని వెంటనే అధ్యయనం చేయాలంటూ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## ఖైదీలకు క్షమాభిక్షపై ప్రభుత్వం సానుకూలం: హోం మంత్రి



**అమరావతి, ఫిబ్రవరి 23:** జైలులోని ఖైదీలకు క్షమాభిక్ష విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సోమవారం 8వ రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జైళ్లు, సంస్కరణల చట్టం సవరణపై బిల్లును అసెంబ్లీలో హోంమంత్రి అనిత ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. ఖైదీల సంస్కరణల కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కేంద్రం తెచ్చిన చట్టం మేరకు ఇక్కడ కూడా సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. ఖైదీలు జైలులో ఉండి చదువుకునేలా అవకాశాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు.ఖైదీల్లో పరివర్తన తీసుకురావటం కోసం చట్టంలో మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా ఖైదీల పిల్లల కోసం జైలులో ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఖైదీల నేరచరిత్ర, ప్రవర్తన ఆధారంగా కేటగిరీలుగా విభజిస్తామని పేర్కొన్నారు. ఖైదీలు మారేందుకు, మానసిక పరివర్తన తెచ్చేలా ఓపెన్ ఎయిర్ జైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖైదీలు.. వ్యవసాయంతో పాటు ఇతర వృత్తులు నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు.ఇక ఈ బిల్లుపై చర్చలో పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైళ్ల శాఖ ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ చట్టంలో ప్రస్తావన లేదన్నారు. జైళ్లలో ఖైదీల సంఖ్య పెరిగినా సౌకర్యాలు మాత్రం పెరగటం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జైళ్ల శాఖలో 30 శాతం సిబ్బంది పోస్టులు ఖాళీగానే ఉన్నాయని వివరించారు. జైళ్లలో మహిళా సిబ్బంది కొరత చాలా ఎక్కువగా ఉందని గుర్తు చేశారు. అండర్ ట్రయల్ ఖైదీలు న్యాయ సహాయం లేకపోవడంతో జైళ్లలోనే ఉండిపోతున్నారని గుర్తు చేశారు.చిన్న చిన్న కేసుల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న వారి సత్ ప్రవర్తన ఆధారంగా బయటకు పంపించాలన్నారు.

# లంచం అవినీతే సీఎం అసలైన స్నేహితులు



**తమిళనాడు :** తమిళనాడు రాజకీయాల్లో ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ, నటుడిగా స్టార్‌డమ్ సాధించి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్ అధికార పార్టీ డీఎంకేను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ, ఆయన అసలైన స్నేహితులు లంచం, అవినీతి, స్వార్థ రాజకీయాలేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.
మార్పు ఎక్కడుంది?వెల్లూరులో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన విజయ్, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రచారం పూర్తిగా నాటకమని అన్నారు. "రాష్ట్రాన్ని సూపర్‌స్టార్ స్టేట్ చేశామని చెబుతున్నారు. కానీ ప్రజల జీవన స్థాయిలో మార్పు ఎక్కడుంది?" అంటూ ప్రశ్నించారు. తమిళనాడు గతంలో నిజమైన అభివృద్ధిని చూసిందంటే అది కామరాజ్, అన్నాదురై, ఎంజీఆర్ వంటి మహానేతల కాలంలోనేనని గుర్తుచేశారు. చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయంటూ!ఆ రోజుల్లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగేదని, ఇప్పుడు మాత్రం ప్రచారం, రాజకీయ లాభాలే ముఖ్యమైపోయాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఉల్టా మోడల్ గవర్నమెంట్, స్టాండ్ అప్ కామెడీ ప్రభుత్వం అంటూ ఎద్దేవా చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయని విజయ్ పేర్కొన్నారు. "ఈసారి అందరూ కలిసి నన్నే లక్ష్యంగా చేసుకున్నారు. అయినా ప్రజలే నా బలం" అన్నారు. అసలు పోరు తన పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) డీఎంకే మధ్యేనని స్పష్టం చేశారు.ప్రజల హక్కును ఎవరూ లాక్కోలేరు!"తమిళనాడు అంటే విజయ్- విజయ్ అంటే తమిళనాడు" అంటూ భావోద్వేగ వ్యాఖ్యలు చేసిన ఆయన, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు. స్టాలిన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని, పేదల సమస్యలు అలాగే ఉన్నాయని ఆరోపించారు. టీవీకే అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వెళ్లి ప్రజలను స్వయంగా కలుస్తానని హామీ ఇచ్చారు. ప్రతి పౌరుడి సమస్యను వినిపించి పరిష్కారం చూపుతానన్నారు. ప్రజల ఓటు హక్కు పవిత్రమని, ఎవరూ దాన్ని లాక్కోలేరని స్పష్టం చేశారు. తమ పార్టీ ఎన్నికల గుర్తు విజల్?కు ఓటు వేయాలని కార్యకర్తలు, అభిమానులను కోరారు. "మా ఓటు, మా హక్కు" అంటూ నినాదాలు చేశారు.రాజకీయాల్లో ఆసక్తిఇదిలా ఉండగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రధానంగా అధికార డీఎంకే కూటమి, ప్రతిపక్ష అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఏఐఏడీఎంకే) ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి మధ్య పోటీ నెలకొంది. ఎన్డీఏలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషిస్తోంది. ఇక డీఎంకే కూటమిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సహా పలు పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. ఈ రాజకీయ సమీకరణాల మధ్య విజయ్ పార్టీ టీవీకే కొత్త శక్తిగా రంగప్రవేశం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.సినీ కెరీర్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టిన విజయ్, యువత మరియు అభిమానుల మద్దతుతో ముందుకు సాగుతున్నారు. ఆయన సభలకు భారీగా జనసందోహం తరలివస్తుండటం రాజకీయ వర్గాల్లో ఇపప్డు చర్చనీయాంశమవుతోంది. అధికార పార్టీపై నేరుగా దాడి చేస్తూ, ప్రజలతో భావోద్వేగ అనుబంధం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి, విజయ్ వ్యాఖ్యలతో తమిళనాడు రాజకీయాల్లో వేడి మరింత పెరిగింది. డీఎంకే ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తూ, ప్రత్యామ్నాయ నాయకత్వంగా తనను ప్రజలకు పరిచయం చేసుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ వ్యాఖ్యలు ఎంత మేర ప్రభావం చూపుతాయో, టీవీకే ఎంత వరకు ప్రభావం చూపగలదో ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.

## బంగాల్ రాజకీయ చాణక్యుడు ఇక లేరు - టీఎంసీ అగ్రనేత ముకుల్ రాయ్ కన్నుమూత



**బంగాల్ :** గత కొన్నిరోజులుగా కోమాలో ఉన్న బంగాల్‌కు చెందిన సీనియర్ రాజకీయ నేత, రైల్వే శాఖ మాజీ మంత్రి ముకుల్ రాయ్ (71) కన్నుమూ శారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున 1.30గంటల ప్రాంతంలో గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు శుంభాన్షు రాయ్ తెలిపారు. ముకుల్ మృతి పట్ల పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు సంతాపం తెలుపుతున్నారు.ముకుల్ రాయ్ ప్రస్థాన.లెఫ్ట్ భావజాలంతో వామపక్ష పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత కాంగ్రెస్ నేత మృణాల్ సిన్హారాయ్ ప్రోత్సాహంతో ఆ పార్టీలో చేరారు. ఈ క్రమంలోనే ఆయనకు మమతా బెనర్జీతో పరిచయం ఏర్పడింది. వీరి పరిచయం బంగాల్ రాజకీయ చరిత్రను మార్చేసే ద్వయానికి పునాది అయ్యింది. 1998లో మమతా బెనర్జీ కాంగ్రెస్‌ను వీడి సొంత పార్టీ పెట్టాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆమెతో నడిచిన అతికొద్ది మందిలో ముకుల్ రాయ్ ముందు వరుసలో ఉంటారు. తృణమూల్ కాంగ్రెస్ 9మంది వ్యవస్థాపక సభ్యుల్లో ముకుల్ రాయ్ ఒకరు. మమతా బెనర్జీ పార్టీకి ముఖచిత్రంగా ఉంటే, తెర వెనుక ఉండి పార్టీ యంత్రాంగాన్ని నడిపించడంలో ముకుల్ కీలక పాత్ర పోషించారు.ముకుల్ రాయ్ కేవలం రాష్ట్ర రాజకీయాలకే పరిమితం కాకుండా, జాతీయ రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించారు. 2009లో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ-2 ప్రభుత్వంలో ఆయన షిప్పింగ్ శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2011లో మమతా బెనర్జీ పశ్చిమ బంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో, కేంద్ర రైల్వే మంత్రి పదవికి దినేష్ త్రివేదిని నియమించారు. అయితే, రైల్వే ఛార్జీల పెంపు విషయంలో తలెత్తిన విభేదాల కారణంగా త్రివేది తప్పుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మమతా బెనర్జీ అత్యంత తనకు అత్యంత నమ్మకస్థుడైన ముకుల్ రాయ్‌ను కేంద్ర రైల్వే మంత్రిగా నియమించారు.

## అమెరికా దాడుల భయం.. ఇరాన్‌లో పరిస్థితి ఉద్రి



**ఇరాన్ :** ఏ క్షణమైనా ఇరాన్ పై అమెరికా దాడులు చేయవచ్చునన్న అంచనాలు, విద్యార్థుల ఆందోళనలతో ఆ దేశంలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని భారత పౌరులకు అక్కడి మన ఎంబసీ తాజాగా అడ్వయిజరీ జారీచేసింది. తక్షణమే ఆ దేశాన్ని వీడాలని సూచించింది.'ఇరాన్‌లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా జనవరి 5న భారత ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు కొనసాగింపుగా మళ్లీ అడ్వయిరీ జారీ చేస్తున్నాం. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయులు (విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు, పర్యాటకులు) కమర్షియల్ విమానాలతో సహా అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గాల ద్వారా ఇరాన్‌ను తక్షణమే విడిచిపెట్టి వెళ్లండి. భారత పౌరులు, భారత సంతతి వ్యక్తులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించండి. ఆందోళనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండండి. ఇరాన్‌లోని భారత ఎంబసీతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ ఉండండి' అని ఇరాన్‌లోని భారత ఎంబసీ తన అడ్వయిజరీలో పేర్కొన్నది.అలాగే తాజా పరిణామాల సమాచారం కోసం స్థానిక మీడియాను గమనిస్తూ ఉండాలని సూచించింది. భారతీయులంతా పాస్‌పోర్ట్‌లు, ఐడీ కార్డులతో సహా తమ ప్రయాణ, ఇమిగ్రేషన్ పత్రాలను ఎల్లప్పుడూ తమవద్ద సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పింది. ఈ విషయంలో ఎలాంటి సాయం కోసమైనా భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొంది. ఇప్పటివరకు ఎంబసీ వద్ద మీ పేర్లు నమోదు చేసుకోకపోతే వెంటనే రిజిస్టర్ చేయించుకోవాలి' అని భారత ఎంబసీ తన అడ్వయిజరీలో తెలిపింది.

# 30 సెకన్లలో 27 కత్తిపోట్లు- సినీ ఫక్కీలో మైనర్ల దాడి- చెంపదెబ్బ కొట్టాడనే కక్షతోనే!




**మధ్యప్రదేశ్ :** మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో దారుణం జరిగింది. స్నూకర్ క్లబ్?లో మైనర్ల మధ్య జరిగిన వివాదం కలకలం రేపింది. పదో తరగతి చదువుతున్న విద్యార్థిపై తోటి విద్యార్థులు కత్తితో దాడి చేశారు. కేవలం 30 సెకన్లలోనే 27 సార్లు కత్తితో పొడిచాడు. సినీ ఫక్కీలో జరిగిన ఈ దాడి ఆలస్యంగా వెలుగులో వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ఈ ఘటన ఫిబ్రవరి 15న జరిగింది. అందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ దృశ్యాలు ఆ తర్వాత వెలుగులో వచ్చాయి. ఈ ఘటనలో గాయపడిన 16 ఏళ్ల విద్యార్థి, గౌతమ్ నగర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నివసిస్తున్నాడు. అతడు రోజూ టీలా జమాల్?పురా గణేష్ చౌక్‌లోని స్నూకర్ క్లబ్ వెళ్తుంటాడు. నిందుతులు, బాధితుడు ఒకే కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో చదువుకుంటున్నారు. అయితే ఫిబ్రవరి 15నక్లబ్ వద్ద ఇద్దరు మైనర్ విద్యార్థులు ముందుగానే వేచి ఉన్నారు. 10వ తరగతి విద్యార్థి అక్కడికి చేరుకున్న వెంటనే అతనిపై దాడి ప్రారంభించారు. సినిమా స్టైల్?లో క్లబ్?లోకి ప్రవేశించి కత్తితో తీవ్రంగా గాయపరిచారు. 30 సెకన్లలో 27 సార్లు కత్తితో పొడిచారు. వెంటనే అక్కడి నుంచి పరారయ్యారు. ఈ దాడిలో విద్యార్థి చేతికి 10కు పైగా లోతైన గాయలు అయ్యాయి. రెండు వేళ్లు తెగిపోయాయి. అంతేకాకుండా భుజం, వీపుపై కూడా తీవ్రంగా గాయాలు అయ్యాయి. అక్కడ ఉన్నావారు గాయపడిన విద్యార్థిని వెంటనే ఆస్పత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.పాత గొడవే కారణంఈ దాడికి కారణం పాత గొడవే అని పోలీసులు తెలిపార. క్లబ్?లో కొద్ది రోజులు వీరి మధ్య గొడవ జరిగింది. ఆ సమయంలో బాధితుడు, ఇద్దరు నిందితులను చెంపదెబ్బ కొట్టాడు. దీంతో కక్ష పెంచుకున్న విద్యార్థులు, బాధితుడిపై ఫిబ్రవరి 15న దాడి చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు మోదు చేశారు. దాడి కేసుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు టీలా జమాల్?పురా ఎస్పీ అశుతోశ్ ఉపాధ్యాయ్ తెలిపారు. ఇద్దరు మైనర్లకు నోటీసులు జారీ చేసి విడిచిపెట్టినట్లు చెప్పారు. వైద్య నివేదికల ఆధారంగా మరిన్ని అభియోగాలు నమోదు చేసినట్లు వెల్లడిం చారు. అయితే ఘటనకు సంబంధించిన వీడియోను సదరు విద్యార్థులే సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు తెలిపారు. వాటి ఆధారంగానే కేసు నమోదు చేసిటన్లు చెప్పారు.వీడియో గేమ్స్?లో ఎర- పిల్లల లైంగిక వీడియోలు సేల్- దంపతులకు ఉరిశిక్షఇది ఉండగా, చిన్న పిల్లల లైంగికంగా వేధించే వీడియోలు చిత్రీకరించి వాటిని డార్క్? వెబ్?లో ప్రసారం చేసిన ఓ జంటకు ఇటీవల ఉరిశిక్ష విధించింది బాండా పోక్సో కోర్టు. ఉత్తర్?ప్రదేశ్ రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మాజీ జూనియర్ ఇంజినీర్ రాం భావన్ (50), అతడి భార్య దుర్గావతి (47) కలిసి దాదాపు 33 మంది బాలబాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వెల్లడైంది. 3 నుంచి 18 ఏళ్లలోపు బాలబాలికలను లైంగికంగా వేధించే 2 లక్షల వీడియోలను తీసి, వాటికి రేటు కట్టి డార్క్ వెబ్‌లో 47 దేశాల వాళ్లకు అమ్మేశారని దర్యాప్తులో గుర్తించారు. దాదాపు 12 ఏళ్ల పాటు ఈ దందాను రాం భావన్, దుర్గావతి దంపతులు నడిపారని విచారణలో తేలింది. 2010 నుంచి 2020 వరకు బండా చిత్రకూట్ ప్రాంతాల్లో ఈ దారుణాలకు పాల్పడినట్లు గుర్తించారు. చిన్నారులను ఆకర్షించేందుకు ఆన్?లైన్ వీడియో గేమ్స్?కు యాక్సెస్ ఇవ్వడం, నగదు బహుమతులు ఇవ్వడం వంటి చేసినట్లు తెలిసింది.2020 అక్టోబరులో ఈ సెక్స్ రాకెట్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రాం భావన్ దంపతులపై సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసింది. అనంతరం 2021 ఫిబ్రవరిలో ఛార్జ్‌షీట దాఖలు చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 20న బాండా ప్రత్యేక పోక్సో కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. న్యాయస్థానం వారిద్దరికి మరణశిక్షను విధించింది. బాధిత బాలబాలికలు అందరికీ రూ.10 లక్షలు చొప్పున పరిహారాన్ని చెల్లించాలని ఉత్తర్?ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. రాం భావన్ దంపతుల ఇంట్లో నుంచి సీజ్ చేసిన రూ.8 లక్షలను కూడా బాధిత బాలలకు సరిసమానంగా పంచాలని నిర్దేశించింది.

## రాజగోపాలాచారి ప్రతిమను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ:** బ్రిటీష్ రాజ్యాధికారానికి చిహ్నాలుగా ఉన్న ఆనవాళ్లను ప్రభుత్వం తొలగిస్తున్నది. దీనిలో భాగంగా ఇవాళ ఎడ్విన్ లుటెన్స్ ప్రతిమను తొలగించి, దాని స్థానంలో తొలి గవర్నర్ జనరల్ రాజగోపాలాచారి ప్రతిమను ప్రతిష్టించారు. రాష్ట్రపతిపభవన్ వద్ద చక్రవర్తి రాజగోపాలాచారి ప్రతిమను ఇవాళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. అశోక మండపం వద్ద ఉన్న గ్రాండ్ ఓపెన్ స్టెయిర్‌కేస్ దగ్గర చక్రవర్తి రాజగోపాలాచారి బొమ్మను ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి భవన్‌ను నిర్మించిన ఎడ్విన్ లుటెన్స్ స్థానంలో రాజగోపాలాచారి ప్రతిమను ఓపెన్ చేశారు.బ్రిటీష్ మైండ్‌సెట్‌ను పారద్రోలి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేయనున్నట్లు రాష్ట్రపతి భవన్ ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లాడారు. రాజాజి ప్రతిమను ఆవిష్కరించడం అంటే.. బ్రిటీష్ పాలకుల ప్రభావాన్ని పారద్రోలడమే అవుతుందని అన్నారు. సీ రాజగోపాలాచారిని గుర్తు చేసుకోవడం అటే రాజాజి ఉత్సవాన్ని నిర్వహించడమే అన్నారు. బ్రిటీష్ ప్రాబల్యం నుంచి బయటపడే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. గులామీకి మనసిక్తా సే ముక్తి అన్న విజన్‌తో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇది ప్రభుత్వ సేవా భావనను ప్రతిబింబిస్తుందన్నారు.

# రూ.5 లక్షల లంచం కేసులో బీజేపీ ఎమ్మెల్యేకు జ్యుడీషియల్ కస్టడీ



**కర్ణాటక :** కాంట్రాక్టర్ నుంచి రూ.5 లక్షల లంచం తీసుకుంటూ కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు లమాని పట్టుబడ్డారు. కోర్టులో హాజరుపరచగా మార్చి 3వరకు జ్యుడీషియల్ కస్టడీని విధించింది. గదగ్ నుంచి బెంగళూరుకు తీసుకువచ్చి ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచగా జ్యుడీషియల్ కస్టడీ విధించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.
ఇదీ జరిగిందిలోకాయుక్త అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, గదగ్ జిల్లాలోని సంకదల్ గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న అడ్డుగోడ నిర్మాణానికి దాదాపు రూ.కోటి రూపాయలు ఖర్చవుతుందని అంచనా. దీనిని అమలు చేసేందుకు శిరహట్టి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే కమిషన్?ను డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ విజయ పూజారాను రూ.11 లక్షల లంచం ఇవ్వాలని చెప్పారు. దీంతో కాంట్రాక్టర్ లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే తనను రూ.11లక్షలు లంచం అడిగారని చెప్పారు. దీంతో ఎమ్మెల్యేను రెడ్? హండెడ్?గా పట్టుకునేందుకు ఒక ప్లాన్ చేశారు. దాని ప్రకారం శనివారం గదగ్ జిల్లాలోని లక్ష్మేశ్వర్ పట్టణంలోని ఎమ్మెల్యే యాజమాన్యంలోని బాలాజీ ఆసుపత్రిలో రూ.5లక్షల లంచం ఇచ్చేందుకు కాంట్రాక్టర్ వెళ్లాడు. లోకాయుక్త అధికారులు కూడా అక్కడే ఉన్నారు. రూ.5లక్షలు తీసుకుంటుండగా, లోకాయుక్త పోలీసులు ఎమ్మెల్యేను పట్టుకున్నారు. ఆయనతో పాటు ఇద్దరు పీఏలు మంజునాథ్, గురు నాయక్‌లను కూడా అదుపులోకి తీసుకున్నారు.కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిరసనలుఅయితే అధికారుల దాడి సమయంలో పీఏ సమీపంలోని ఓ ప్రైవేటు పాఠశాలలోకి ఒక కాగితంలో రూ.50,000 నోట్ల కట్టను విసిరాడు. వెంటనే లోకాయుక్త అధికారులు అక్కడికి చేరుకుని పీఏ విసిరిన డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. లోకాయుక్త అధికారుల దాడి వార్త తెలియగానే, ఎమ్మెల్యేల మద్దతుదారులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బాలాజీ ఆస్పత్రికి చేరుకున్నారు. ఇది కావాలనే ఎమ్మెల్యేపై పన్నిన కుట్ర అని ఆరోపించారు. పెద్ద సంఖ్యలో జనం గుమిగూడి గందరగోళం సృష్టించే అవకాశం ఉన్నందున, ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు ప్రజలను అక్కడి నుంచి చెదరగొట్టారు.
శనివారం రాత్రే ఎమ్మెల్యే చంద్ర లమానీ, ఆయన ఎమ్మెల్యేలను బెంగళూరుకు తీసుకువచ్చారు. అంతేకంటే ముందు గదగ్? జిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం బెంగళూరులోని ప్రజాప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ముందు హాజరుపరిచినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే వారికి మార్చి 3 వరకు జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేసింది. ఆ తర్వాత ఆయన్ను పరప్పన అగ్రహారంలోని బెంగళూరు సెంట్రల్ జైలుకు తరలించారు.ఆరోపణలు చేసినవారే లంచం కేసులో చిక్కుకున్నారు – సీఎం సిద్దరామయ్య
ఈ విషయంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఇతరులపై అవినీతి ఆరోపణలు చేసే బీజేపీ నాయకులు ఇప్పుడు లంచం కేసులో చిక్కుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'శిరాహట్టి బీజేపీ ఎమ్మెల్యే చంద్రు లమాని లంచం కేసులో లోకాయుక్త అధికారులకు చిక్కారు. ఇతర పార్టీల వ్యక్తులపై బీజేపీ నేతలు సులభంగా లంచం ఆరోపణలు చేసేవారు. ఇతరుల వైపు వేలు చూపిన బీజేపీ నేతలే ఇప్పుడు లంచం కేసులో చిక్కుకోవడం సిగ్గుచేటు. లోకాయుక్త దర్యాప్తు కొనసాగనివ్వండి. పూర్తి నిజం బయటకు రావాలి. మేము దానిని అడ్డుకోం' అని సిద్ధరామయ్య అన్నారు.జేపీపై డీకే వ్యంగ్యాస్త్రాలమరోవైపు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా బీజేపీపై విమర్శలు చేశారు. దేశంలో అత్యంత నిజాయితీపరులు బీజేపీ రాజకీయ నాయకులు కాదా అని వ్యంగ్యంగా అన్నారు. లోకాయుక్త ఒక స్వతంత్ర సంస్థ, దాని దర్యాప్తులో తాము జోక్యం చేసుకోమని తెలిపారు. లోకాయుక్తలో నమోదైన ఫిర్యాదు ఆధారంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ముస్లిం మహిళల పట్ల బీజేపీ నేత వివక్ష దుప్పట్ల పంపిణీ నిరాకరణ



**జైపూర్:** ఒక బీజేపీ నేత ముస్లిం మహిళల పట్ల వివక్ష చూపారు. వారికి దుప్పట్లు పంచబోనని చెప్పారు. ముస్లిం మహిళలకు పంపిణీ చేసిన బ్లాంకెట్స్‌ను వెనక్కి తీసుకున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని వారితో అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్‌లోని టోంక్ సవాయి మాధోపూర్‌కు చెందిన బీజేపీ నేత, మాజీ ఎంపీ సుఖ్‌బీర్ సింగ్ జౌనాపురియా ఆదివారం ఒక కార్యక్రమంలో దుప్పట్లు పంపిణీ చేశారు. అయితే మహిళల పేర్లు అడిగి బ్లాంకెట్లు ఇవ్వాలని తన అనుచరులకు సూచించారు.కాగా, ఒక ముస్లిం మహిళ తన పేరు చెప్పగా ఆమెకు దుప్పటి ఇవ్వవద్దని సుఖ్‌బీర్ సింగ్ చెప్పారు. ముస్లిం మహిళకు ఇచ్చిన బ్లాంకెట్‌ను వెనక్కి తీసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని దూషించే వారికి దుప్పట్లు తీసుకునే హక్కులేదని తెలిపారు. 'నా మాట వినండి, (ప్రధానమంత్రి) మోదీని దుర్భాషలాడే వారికి (దుప్పట్లు) తీసుకునే హక్కు లేదు. దాని గురించి మీరు చెడుగా అనుకుంటే నేనేమీ చేయలేను' అని అన్నారు. ముస్లిం మహిళలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆయన ఆదేశించారు. దీంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు.మరోవైపు, టోంక్ సవాయి మాధోపూర్ కాంగ్రెస్ ఎంపీ హరీష్ చంద్ర మీనా ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. బీజేపీ నేత సుఖ్‌బీర్ సింగ్ తీరును ఆయన ఖండించారు. 'పేద, నిస్సహాయ మహిళల పేర్లు అడిగి దుప్పట్లు పంపిణీ చేయడం, వారి మతం తెలుసుకుని వెనక్కి తీసుకోవడం సిగ్గుచేటు, అమానుషం' అని ఎక్స్‌లో విమర్శించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# తేజస్ ఫైటర్ జెట్లను భారత్ పక్కన పెట్టిందా



**న్యూఢిల్లీ:** స్వదేశీ యుద్ధవిమానం తేజస్ మళ్లీ ప్రమాద వార్తల్లో నిలిచింది. ఫిబ్రవరి 7వ తేదీన సరిహద్దు ప్రాంతానికి సమీపంలోని వాయుసేన ఎయిర్‌బేస్‌లో ల్యాండింగ్ సమయంలో తేజస్ ఫైటర్ జెట్ రన్‌వేను దాటి వెళ్లడంతో విమానం నిర్మాణ భాగాలకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఆ ఘటనలో పైలట్ ముందస్తు జాగ్రత్త పడడంతో సురక్షితంగా బయటపడ్డాడు.తేజస్ ఫైటర్ జెట్లను భారత్ పక్కన పెట్టిందాబ్రేక్ వ్యవస్థలో లోపం కారణంగానే ఆ ప్రమాదం జరిగి ఉండొచ్చని వర్గాలు చెబుతున్నాయి. ఆ ఘటనపై అధికారిక ప్రకటన విడుదల చేయకపోయినా, భారత వాయుసేన ముందు జాగ్రత్త చర్యగా తమ వద్ద ఉన్న దాదాపు 30 సింగిల్‌సీట్ తేజస్ విమానాలను తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. ప్రతి విమానాన్ని సాంకేతికంగా పూర్తిగా తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలు పరిశీలిస్తున్నట్లు సమాచారం.తేజస్ అంటే ఏమిటి?హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేసిన ఎల్‌సీఏ తేజస్ ఒక సింగిల్ ఇంజిన్, మల్టీ రోల్ ఫైటర్ జెట్. దీన్ని ఏరానాటికల్ డెవలప్?మెంట్? ఏజన్సీ అభివృద్ధి చేసింది. గగనతల రక్షణ, సముద్ర పర్యవేక్షణ, కచ్చితమైన దాడులు వంటి అనేక మిషన్లకు అనువుగా ఆ విమానాన్ని రూపొందించారు. 2003లో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్?పేయీ దీనికి తేజస్ అనే పేరు పెట్టారు. సంస్కృతంలో తేజస్ అంటే కాంతి, శక్తి అనే అర్థం.ఇప్పటివరకు ఎన్ని ప్రమాదాలు జరిగాయంటే తేజస్ విమానాలు 2016 నుంచి వాయుసేనలో సేవలు అందిస్తున్నాయి. ఇప్పటివరకు మూడు ప్రధాన ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. మొదటి ఘటన 2024 మార్చిలో రాజస్థాన్?లోని జైసల్మేర్ సమీపంలో జరిగింది. ఆపరేషనల్ ట్రైనింగ్ సమయంలో తేజస్ విమానం కూలిపోయింది. అయితే పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు. ఆ ఘటనపై విచారణ కమిటీని నియమించారు. రెండో ప్రమాదం ఎక్కడ జరిగిందంటేరెండో ప్రమాదం 2025 నవంబర్‌లో దుబాయ్ ఎయిర్‌షోలో జరిగింది. ఎయిర్ డెమాన్స్ట్రే షన్ సమయంలో విన్యాసాలు చేస్తుండగా విమానం అదుపు తప్పి నేలమీద పడిపోయింది. ఈ ఘటనలో పైలట్ ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. దీనిపై కూడా విచారణ చేపట్టారు. ఇప్పుడు తాజా ఘటన మూడోది. అయితే ఇది క్రాష్ కాకపోయినా, రన్‌వే దాటడం వల్ల విమానం దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది.

# సూపర్ 8లో తడబడ్డ భారత్- దక్షిణాఫ్రికా విక్టరీ- నెక్స్ట్ తప్పక గెలవాల్సిందే!



టీ20 ప్రపంచకప్‌లో వరుస విజయాలతో ఊపు మీద ఉన్న టీమ్?ఇండియాకు సూపర్-8లో షాక్? ఎదురైంది. చిన్న జట్లపై సులువుగా గెలిచిన భారత్‌కు అసలు పరీక్షగా మారిన దక్షిణాఫ్రికా చేతిలో ఘోర పరాభవం తప్పలేదు. గ్రూప్-1లో జరిగిన తొలి మ్యాచ్‌లో ఏకంగా 76 పరుగుల తేడాతో ఓటమి చవిచూసి అభిమానులను నిరాశపరిచింది.మ్యాచ్ ఆరంభం మాత్రం భారత్‌కే అనుకూలంగా సాగింది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ అర్ష్‌దీప్, బుమ్రా జంట కట్టుదిట్టమైన బౌలింగ్‌తో సఫారీలను కుదేలు చేసింది. నాలుగు ఓవర్లకే 20/3తో దక్షిణాఫ్రికా పీకల్లోతు కష్టాల్లో పడింది. డికాక్, మార్‌క్రమ్, రికెల్టన్‌ల వికెట్లు త్వరగా పడిపోవడంతో భారత్ పూర్తిగా మ్యాచ్‌పై పట్టు సాధించినట్టే కనిపించింది. అయితే అక్కడి నుంచే కథ మారిపోయింది. మిల్లర్, బ్రెవిస్ జోడీ ఎదురుదాడికి దిగింది. స్పిన్నర్లపై ఎలాంటి ఒత్తిడి లేకుండా ధాటిగా ఆడారు.ముఖ్యంగా వరుణ్ వేసిన ఓవర్లలో వరుస బౌండరీలు రావడంతో స్కోరు వేగంగా పెరిగింది. బ్రెవిస్ వేగంగా 45 పరుగులు చేయగా, మిల్లర్ 35 బంతుల్లోనే 63 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. చివర్లో స్టబ్స్ కూడా నాటౌట్ 44తో చెలరేగడంతో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 187/7 భారీ స్కోరు సాధించింది. బుమ్రా (3 వికెట్లు), అర్ష్‌దీప్ (2 వికెట్లు) అద్భుతంగా రాణించినా మిగతా బౌలర్లు భారీగా పరుగులు ఇవ్వడం భారత్‌కు చేదుగా మారింది. ముఖ్యంగా మధ్య ఓవర్లలో నియంత్రణ కోల్పోవడం స్పష్టంగా కనిపించింది.188 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు మొదటినుంచే షాక్‌లు తగిలాయి. తొలి ఓవర్లోనే ఇషాన్ కిషన్ ఔటవ్వగా, తిలక్, అభిషేక్ కూడా ఎక్కువ సేపు నిలబడలేకపోయారు. టాప్ ఆర్డర్ వరుసగా కుప్పకూలడంతో భారత్ ఒత్తిడిలో పడింది. సూర్యకుమార్, సుందర్ కొంతసేపు ఆడినా మ్యాచ్‌ను మలుపుతిప్పలేకపోయారు. దక్షిణాఫ్రికా బౌలర్లు పిచ్ పరిస్థితులను అద్భుతంగా వినియోగించుకున్నారు. వేగం తగ్గించి, కచ్చితమైన లెంగ్త్‌తో బంతులు వేయడంతో భారత బ్యాటర్లు తప్పిదాలు చేశారు.అవసరం లేని షాట్లకు ప్రయత్నించి వికెట్లు పారేశారు. యాన్సెన్ వేగంతో పాటు కేశవ్ మహరాజ్ స్పిన్ దెబ్బకు భారత్ పూర్తిగా కుదేలైంది. మధ్యలో హార్దిక్, దూబె కొంతమేరకు రాణించారు. ముఖ్యంగా దూబె 42 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. కానీ మరోవైపు వరుస వికెట్లు పడిపోవడంతో మ్యాచ్ భారత్ చేతుల నుంచి పూర్తిగా జారిపోయింది. చివరకు 18.5 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌట్ అయింది.ఈ మ్యాచ్ భారత్‌కు గట్టి హెచ్చరికలా మారింది. బౌలింగ్‌లో మంచి ఆరంభం వచ్చినా దాన్ని నిలబెట్టుకోలేకపోవడం, బ్యాటింగ్‌లో బాధ్యత లేకపోవడం ఓటమికి ప్రధాన కారణాలయ్యాయి. పెద్ద జట్లపై ఆడేటప్పుడు ఓపిక, ప్లాన్? ఎంత ముఖ్యమో ఈ మ్యాచ్ స్పష్టంగా చూపించింది. ఇప్పుడు భారత్ తన తదుపరి మ్యాచ్‌లో జింబాబ్వేను ఎదుర్కోనుంది. టోర్నీలో ముందుకు సాగాలంటే తప్పక గెలవాల్సిందే. ఈ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని బలంగా తిరిగి రావాలని అభిమానులు ఆశిస్తున్నారు.

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: మార్‌క్రమ్ (సి) హార్దిక్ (బి) అర్ష్‌దీప్ 4; డికాక్ (బి) బుమ్రా 6; రికెల్టన్ (సి) దూబె (బి) బుమ్రా 7; బ్రెవిస్ (సి) అభిషేక్ (బి) దూబె 45; మిల్లర్ (సి) తిలక్ (బి) వరుణ్ 63; స్టబ్స్ నాటౌట్ 44; యాన్సెన్ (సి) రింకు (బి) అర్ష్‌దీప్ 2; బోష్ (సి) అండ్ (బి) బుమ్రా 5; రబాడ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 11 మొత్తం: (20 ఓవర్లలో 7 వికెట్లకు) 187; వికెట్ల పతనం: 1-10, 2-12, 3-20, 4-117, 5-152, 6-158, 7-167; బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-28-2; బుమ్రా 4-0-15-3; వరుణ్ చక్రవర్తి 4-0-47-1; సుందర్ 2-0-17-0; హార్దిక్ 4-0-45-0; శివమ్ దూబె 2-0-32-1భారత్ ఇన్నింగ్స్: ఇషాన్ కిషన్ (సి) రికెల్టన్ (బి) మార్‌క్రమ్ 0; అభిషేక్ శర్మ (సి) బోష్ (బి) యాన్సెన్ 15; తిలక్ వర్మ (సి) డికాక్ (బి) యాన్సెన్ 1; సూర్యకుమార్ (సి) బ్రెవిస్ (బి) బోష్ 18; వాషింగ్టన్ సుందర్(సి) డికాక్ (బి) బోష్ 11; శివమ్ దూబె (సి) ఎంగిడి (బి) యాన్సెన్ 42; హార్దిక్ పాండ్య (సి) స్టబ్స్ (బి) కేశవ్ 18; రింకు (సి) స్టబ్స్ (బి) కేశవ్ 0; అర్ష్‌దీప్ (సి) స్టబ్స్ (బి) కేశవ్ 1; వరుణ్ నాటౌట్ 0; బుమ్రా (సి) మార్‌క్రమ్ (బి) యాన్సెన్ 0; ఎక్స్‌ట్రాలు 5 మొత్తం: (18.5 ఓవర్లలో ఆలౌట్) 111; వికెట్ల పతనం: 1-0, 2-5, 3-26, 4-43, 5-51, 6-86, 7-86, 8-88, 9-111; బౌలింగ్: మార్‌క్రమ్ 1-0-5-1; యాన్సెన్ 3.5-0-22-4; రబాడ 4-0-32-0; ఎంగిడి 4-0-15-0; కేశవ్ మహరాజ్ 3-0-24-3; కార్బిన్ బోష్ 3-0-12-2.

# 15 దేశాలు కలిపితే ఆ ఒక్క టీమ్- క్రికెట్ ప్రపంచంలో ఈ వింత జట్టు గురించి తెలుసా?

: క్రికెట్ ప్రపంచంలో ప్రతి దేశానికి ఒక ప్రత్యేకమైన జట్టు ఉంటుంది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ ఇలా ఏ దేశం తీసుకున్నా ఆ దేశ పౌరులే ఆ జట్టు తరపున ఆడుతుంటారు. కానీ ప్రపంచంలో ఒక జట్టు మాత్రం ఇందుకు భిన్నంగా కనిపిస్తుంది. ఏకంగా 15 వేర్వేరు దేశాలు, ప్రాంతాల నుంచి వచ్చిన ఆటగాళ్లు అందరూ కలిసి ఒకే జట్టుగా మైదానంలోకి దిగుతారు. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది అక్షరాలా నిజం. ప్రస్తుతం జరుగుతున్న టీ20 వరల్డ్ కప్ 2026లో కూడా ఈ జట్టు తన బలాన్ని చూపిస్తోంది. చాలా మంది ఈ జట్టు పేరును ఒక దేశం పేరుగా భావిస్తుంటారు కానీ అది కేవలం ఒక దేశం కాదు. ఇంతకీ ఆ జట్టు ఏంటి? ఆ 15 దేశాల కథ ఏంటో ఇప్పుడు వివరంగా చూద్దాం.

వెస్టిండీస్ అంటే ఒక దేశం కాదు

మనం క్రికెట్?లో చూసే వెస్టిండీస్ అనేది ఒక దేశం పేరు కాదు. కరీబియన్ సముద్రం చుట్టుపక్కల ఉన్న అనేక చిన్న చిన్న దేశాలు కలిసి వెస్టిండీస్ పేరుతో క్రికెట్?లోకి ఎంట్రీ ఇచ్చాయి. అందుకే దీన్ని కరీబియన్ దేశాల కూటమి అని కూడా పిలుస్తుంటారు. నెలవంక ఆకారంలో దాదాపు 3,200 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ దీవులన్నీ కలిసి ఒకే జెండా కింద క్రికెట్ ఆడతాయి. ఈ జట్టులో ఉండే ఆటగాళ్లు వేర్వేరు ద్వీపాలకు చెందిన వారు కావడం విశేషం.

గ్రేటర్ యాంటిలిస్ నుంచి లెసర్ యాంటిలిస్ దాకా

వెస్టిండీస్ భౌగోళికంగా చాలా వైవిధ్యంగా ఉంటుంది. ఇందులో మొదటిది గ్రేటర్ యాంటిలిస్. ఇందులో జమైకా, క్యూబా, ప్యూర్టో రికో వంటి పెద్ద పెద్ద దీవులు ఉంటాయి. ఇక రెండోది లెసర్ యాంటిలిస్. ఇక్కడ బార్బడోస్, సెయింట్ లూసియా, గ్రెనడా, డొమినికా వంటి చిన్న చిన్న దీవులు కనిపిస్తాయి. వీటితో పాటు ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలకు సమీపంలో ఉండే బహామాస్, ట్రినిడాడ్ అండ్ టొబాగో వంటి ప్రాంతాలు కూడా ఈ జట్టులో భాగమే. బెర్ముడా కూడా భౌగోళికంగా దూరంగా ఉన్నా, సంస్కృతి పరంగా వీరితోనే కలిసి ఉంటుంది.

దిగ్గజ ఆటగాళ్లు- వారి సొంత దేశాలు ఏవి?

క్రికెట్ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ఎంతో మంది లెజెండరీ ప్లేయర్స్



ఈ జట్టు నుంచి వచ్చారు. అయితే వారందరూ వెస్టిండీస్?లోని వేర్వేరు దేశాలకు చెందిన వారు. ఉదాహరణకు బ్యాటింగ్ దిగ్గజం బ్రాయిన్ లారా, డ్వేన్ బ్రావో, కీరన్ పొలార్డ్ ట్రినిడాడ్ దేశానికి చెందిన వారు. విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్ జమైకా నుంచి రాగా, గ్రేట్ వివ్ రిచర్డ్స్ ఆంటిగ్వా అండ్ బార్బుడా దేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఇలా వేర్వేరు దేశాల ప్రతిభ అంతా కలిసి వెస్టిండీస్?ను ఒక పవర్ ఫుల్ టీమ్?లా మార్చింది.

క్రికెట్ ప్రపంచాన్ని శాసించిన వెస్టిండీస్

1970ల చివరి నుంచి 80ల ప్రారంభం వరకు వెస్టిండీస్ అంటే ప్రపంచ క్రికెట్?కు ఒక ఐకాన్ లాగా నిలిచింది. ఆ కాలంలో ఈ జట్టును ఓడించడం ఎవరికీ సాధ్యం కాలేదు. 1975, 1979లో జరిగిన మొదటి రెండు వన్డే వరల్డ్ కప్?లను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. అదే విధంగా టీ20 ఫార్మాట్ లో కూడా 2012, 2016లో రెండుసార్లు ప్రపంచ విజేతగా నిలిచింది. గ్యారీ సోబర్స్, మాల్కమ్ మార్షల్, మైఖేల్ హోల్డింగ్ వంటి బౌలర్లు తమ వేగంతో ప్రత్యర్థులను వణికించేవారు.

2026 వరల్డ్ కప్?లో వెస్టిండీస్

# జెర్సీ ఏదైనా.. రక్తం మనదే

ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నిర్వహించిన తన నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్?లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న టీ20 వరల్డ్ కప్ 2026లో భారత సంతతికి చెందిన ఆటగాళ్లు వివిధ దేశాల తరపున ఆడుతూ సత్తా చాటుతుండటాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. విదేశీ జెర్సీలు వేసుకున్నప్పటికీ, మన మూలాలు ఉన్న ఆటగాళ్లు మైదానంలో కనిపిస్తుంటే భారతీయులందరి హృదయాలు గర్వంతో నిండిపోతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. ఎక్కడ ఉన్నా సరే భారతీయులు తమ మూలాలను మర్చిపోరని, తాము నివసించే దేశం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన కొనియాడారు.ఈ వరల్డ్ కప్‌లో భారత సంతతి ఆటగాళ్ల ప్రభావం ఏ స్థాయిలో ఉందో ప్రధాని కొన్ని ఉదాహరణలతో వివరించారు. ముఖ్యంగా కెనడా జట్టులో అత్యధికంగా భారత మూలాలున్న ఆటగాళ్లు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా పంజాబ్‌లోని గుర్దాస్‌పూర్‌లో జన్మించగా, నవనీత్ ధాలివాల్ చండీగఢ్ వాసి అని తెలిపారు. హర్ష్ థాకర్, శ్రేయాస్ మోవా వంటి ఆటగాళ్లు కెనడా గర్వపడేలా ఆడుతున్నారని ప్రధాని అన్నారు. అలాగే అమెరికా జట్టులో కూడా మన దేశవాళీ క్రికెట్ నుంచి వెళ్లిన సౌరభ్ నేత్రావల్కర్ (ముంబై), హర్మీత్ సింగ్, మిలింద్ కుమార్ (ఢిల్లీ) వంటి వారు అమెరికా జట్టుకు




వెన్నెముకగా నిలిచారని ప్రశంసించారు. అమెరికా కెప్టెన్ మోనాంక్ పటేల్ గుజరాత్ అండర్-16, అండర్-18 జట్లకు ఆడిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

# మీరు లోన్ ఈఎంఐ చెల్లించకుంటే ఎంత పెనాల్టీ పడుతుంది?




బ్యాంకు పర్సనల్ లోన్, హోమ్ లోన్ తీసుకుంటే క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించడం తప్పనిసరి ఒక వేళ చెల్లించని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. అయితే మీరు ఒక నెల పాటు మీ గృహ రుణ జువీ×ని సకాలంలో చెల్లించలేకపోతే భయపడాల్సిన అవసరం లేదు. ఇది తరచుగా జీతం ఆలస్యం, ఊహించని ఖర్చులు లేదా వైద్య అత్యవసర పరిస్థితుల కారణంగా జరుగుతుంది. జువీ× గడువు తేదీ ముగిసిన వెంటనే బ్యాంక్ వ్యవస్థ మీ ఖాతాను గడువు ముగిసినట్లు చూపించడం ప్రారంభిస్తుంది. ప్రారంభంలో మీకు టెక్స్ట్ సందేశం లేదా ఇమెయిల్ ద్వారా రిమైండర్ అందుతుంది. ఆలస్యం మరికొన్ని రోజులు కొనసాగితే బ్యాంక్ కలెక్షన్ బృందం కాల్ చేసి కారణాన్ని విచారించవచ్చు.


ఈ ఆలస్యానికి బ్యాంక్ ఆలస్య చెల్లింపు ఛార్జీ లేదా జరిమానా వడ్డీని విధిస్తుంది. ఈ మొత్తం బ్యాంక్, రుణ ఒప్పందాన్ని బట్టి మారుతుంది. ఇది సాధారణంగా బాకీ ఉన్న జువీ×పై అదనపు వడ్డీగా జోడిస్తారు. ఆలస్యం ఎంత ఎక్కువగా ఉంటే ఛార్జ్ అంత ఎక్కువగా ఉంటుంది. ఆలస్యం జరిగితే వీలైనంత త్వరగా చెల్లించడం మంచిది.ఇది కూడా చదవండి: ఒక బ్యాంకులో ఎన్ని లక్షలు ఉంచాలో మీకు తెలుసా..? నియమాలు ఏంటిఒకే ఒక్క జువీ× ఆలస్యం వల్ల తమ క్రెడిట్ స్కోరు తగ్గుతుందని ప్రజలు తరచుగా భయపడతారు. అయితే బ్యాంకులు సాధారణంగా జువీ× 30 రోజుల కంటే ఎక్కువ ఆలస్యం అయితే మాత్రమే క్రెడిట్ బ్యూరోలకు సమాచారాన్ని నివేదిస్తాయి. మీరు ఒక నెలలోపు బ్యాలెన్స్‌ను తిరిగి చెల్లిస్తే దాని ప్రభావం పెద్దగా ఉండదు. అయితే, జువీ×లు పదే పదే ఆలస్యం అయితే, మీ జ×దీ×ూ స్కోరు వేగంగా పడిపోవచ్చు. భవిష్యత్తులో కొత్త రుణం పొందడం కష్టమవుతుందిబ్యాంకు ఆ ఇంటిని తిరిగి స్వాధీనం చేసుకోగలదా?ఈఎంఐ మిస్ అయిన వెంటనే ఇంటిని లీగల్ నోటీసు లేదా స్వాధీనం చేసుకోవు. బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం.. వరుసగా 90 రోజులు చెల్లింపులు చేయకపోతేనే రుణాన్ని చీూాగా పరిగణించాలి. అప్పుడే తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభమవుతాయి. దీని అర్థం ఒక నెల పాటు చెల్లించకపోవడం వల్ల మీ ఇల్లు కోల్పోయే ప్రమాదం ఉండదు. కానీ నిరంతర నిర్లక్ష్యం ఖరీదైనది కావచ్చు.అటువంటి పరిస్థితిలో ఏమి చేయాలి?మీరు జువీ× మిస్ అయి ఉంటే మీ బ్యాంకును సంప్రదించి కారణాన్ని వివరించండి. జరిమానాతో సహా మొత్తాన్ని వీలైనంత త్వరగా తిరిగి చెల్లించడానికి ప్రయత్నించండి. సమస్య కొనసాగితే మీరు బ్యాంకుతో రీషెడ్యూల్ లేదా మారటోరియం వంటి ఆప్షన్‌ల గురించి బ్యాంకు సిబ్బందితో చర్చించవచ్చు.

# క్రెడిట్ కార్డు యూజర్లకు అలర్ట్ బిల్లుగా ముందుగా కడితే ఏం అవుతుంది?




ఈ రోజుల్లో క్రెడిట్ కార్డులు దాదాపు ప్రతి ఒక్కరు వాడుతున్నారు. కానీ నెలవారీ బిల్లు జనరేట్ అయిన వెంటనే, ఒక పెద్ద ప్రశ్న తలెత్తుతుంది. స్టేట్‌మెంట్ అందిన వెంటనే బిల్లు చెల్లించాలా, లేదా గడువు తేదీ వరకు వేచి ఉండటం మంచిదా? బిల్లు చెల్లింపు సమయం మీ క్రెడిట్ స్కోర్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది కాబట్టి ఈ గందరగోళం తరచుగా వినియోగదారులలో కొనసాగుతుంది. ఈ విషయంలో సరైన దశలను, అది మీ ఆర్థిక జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో చూద్దాం..మీ ఇమెయిల్ లేదా ఫోన్‌లో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ సందేశం వచ్చినప్పుడు, చాలా మంది గడువు తేదీ వరకు వేచి ఉంటే వారి జ×దీ×ూ స్కోరు పడిపోతుందేమో అని ఆందోళన చెందుతారు. వాస్తవం ఏమిటంటే మీరు స్టేట్‌మెంట్ వచ్చిన వెంటనే చెల్లించాలా లేదా గడువు తేదీలోపు మీ బిల్లును చెల్లించడానికి గ్రేస్ పీరియడ్‌ని ఉపయోగించాలా అనేది మీ క్రెడిట్ స్కోరుకు పట్టింపు లేదు. మీ చెల్లింపు బ్యాంకు నిర్దేశించిన గడువులోపు జరిగితే, మీ ఆర్థిక రికార్డు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. మీ ఆర్థిక సౌలభ్యం, నగదు లభ్యతను బట్టి మీరు ఏదైనా ఎంపికను ఎంచుకోవచ్చుగడువు తేదీ వరకు వేచి ఉండటంలో తప్పు లేదు, కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ గడువు దాటితే, మీకు నిజమైన ఇబ్బంది మొదలవుతుంది. బ్యాంకు గడువు తర్వాత చెల్లింపు చేయడం ఆలస్య చెల్లింపుగా పరిగణించబడుతుంది. ఇది మీ మొత్తం క్రెడిట్ చరిత్రను తీవ్రంగా దెబ్బతీసే తీవ్రమైన తప్పు. మీ జ×దీ×ూ స్కోరు దెబ్బతిన్న తర్వాత, భవిష్యత్తులో గృహ రుణం, కారు రుణం లేదా కొత్త కార్డు పొందడం చాలా కష్టం అవుతుంది. అందువల్ల, బిల్లులను సకాలంలో చెల్లించడం ఆర్థిక ప్రాధాన్యతగా చేసుకోవడం చాలా ముఖ్యం.క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లలో ఎల్లప్పుడూ రెండు రకాల మొత్తాలు కనిపిస్తాయి. మొత్తం బకాయి, కనీస బకాయి. కనీస మొత్తాన్ని లేదా కనీస బకాయిని చెల్లించడం వల్ల బ్యాంకు జరిమానాలను నివారించవచ్చని, వారి శ్రేయస్సును నిర్ధారిస్తుందని ప్రజలు తరచుగా అనుకుంటారు. అయితే ఆర్థిక దృక్కోణం నుండి, ఇది ఒక పెద్ద ఉచ్చు అని నిరూపించబడింది. మిగిలిన మొత్తం అంటే కనీస మొత్తం, వచ్చే నెలకు ముందుకు తీసుకెళ్లబడుతుంది. బ్యాంకులు దానిపై గణనీయమైన వడ్డీని వసూలు చేస్తాయి. ఈ అలవాటు క్రమంగా గణనీయమైన అప్పుకు దారితీస్తుంది. మీ క్రెడిట్ స్కోర్‌పై దాని ప్రతికూల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఎల్లప్పుడూ పూర్తి బిల్లును చెల్లించండి.

# గోల్డ్ లోన్ / పర్సనల్ లోన్.. ఏది తీసుకుంటే మంచిది?



ఎమర్జెన్సీగా డబ్బు అవసరం వచ్చినప్పుడు గోల్డ్ లోన్ తీసుకోవాలా? లేదా పర్సనల్ లోన్ తీసుకోవాలా? అనే డౌట్ చాలామందిలో కనిపిస్తోంది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ లోన్ తీసుకోవాలి అనేది వ్యక్తిగత పరిస్థితులు, అవసరాలపై ఆధారపడి ఉంటుందని అంటున్నారు. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..గోల్డ్ లోన్ విషయంలో ప్రధాన ప్రయోజనం తక్కువ వడ్డీ రేటు. బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకోవడం వల్ల బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు తక్కువ రిస్క్‌గా భావిస్తాయి. అందువల్ల పర్సనల్ లోన్‌తో పోలిస్తే వడ్డీ సాధారణంగా తక్కువగా ఉంటుంది. అదనంగా గోల్డ్ లోన్ త్వరగా మంజూరు అవుతుంది, క్రెడిట్ స్కోర్ ప్రభావం తక్కువగా ఉంటుంది. అత్యవసరంగా తక్కువ ఖర్చుతో డబ్బు అవసరమైనప్పుడు ఇది అనుకూలంగా ఉంటుంది. అయితే బంగారం తాకట్టు పెట్టాల్సి ఉండటం ప్రధాన లోపంగా నిపుణులు చెబుతున్నారు. చెల్లింపులు ఆలస్యమైతే బంగారం వేలం వేయబడే ప్రమాదం ఉంటుంది.మరోవైపు పర్సనల్ లోన్ పూర్తిగా అన్‌సెక్యూర్డ్ రుణం. ఎలాంటి తాకట్టు అవసరం లేకుండా బ్యాంకులు మంజూరు చేస్తాయి. అందువల్ల బంగారం లేదా ఆస్తి లేకున్నా తీసుకోవచ్చు. వినియోగంలో కూడా పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. కానీ దీనిపై వడ్డీ రేటు సాధారణంగా ఎక్కువగా ఉంటుంది. క్రెడిట్ స్కోర్ బలంగా లేకపోతే రుణం మంజూరు కావడం కష్టమవుతుంది లేదా వడ్డీ మరింత పెరుగుతుంది.నిపుణుల సూచన ప్రకారం, తక్కువ వడ్డీతో త్వరగా రుణం కావాలనుకునే వారు, బంగారం అందుబాటులో ఉన్న వారు గోల్డ్ లోన్ వైపు మొగ్గు చూపవచ్చు. అయితే తాకట్టు పెట్టడానికి బంగారం లేకపోతే లేదా ఆస్తిని రిస్క్‌లో పెట్టాలనిపించకపోతే పర్సనల్ లోన్ సరైన ఎంపిక అవుతుంది. మొత్తంగా అవసరం, తిరిగి చెల్లించే సామర్థ్యం, వడ్డీ భారం వంటి అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవడం ఉత్తమమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# అతనొక అద్భుతం.. ఎలాంటి ఈగో లేని వ్యక్తి.. ఆ స్టార్ హీరో పై కమెడియన్ సుదర్శన్ ప్రశంసలు



గుండు సుదర్శన్.. ఈ నటుడు చాలా మంది తెలిసే ఉంటుంది. తన కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తూ మెప్పిస్తూ ఉంటారు సుదర్శన్. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు ఈయన. తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా దివంగత గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి గారితో తనకున్న అనుబంధం గురించి ఎమోషనల్ అయ్యారు. సిరివెన్నెల గారు కేవలం సరస్వతీ పుత్రుడు కాదని, సరస్వతీ స్వరూపుడే అని ఆయన అభివర్ణించారు. తమ కుటుంబంలోని ఏ కార్యక్రమానికైనా హాజరయ్యేవారని, తమది అత్యంత సన్నిహిత సంబంధమని గుర్తు చేసుకున్నారు. సిరివెన్నెల గారి బాల్యం, చిన్న పిల్లవాడి మనస్తత్వం, ఆయన ఇంట్లో కూర్చుని పాటలు రాసిన సందర్భాలు, మనవరాలిపై రాసిన పాట వంటి వ్యక్తిగత జ్ఞాపకాలను పంచుకున్నారు.అలాగే కామెడీ గురించి మాట్లాడుతూ "నవ్వు నాలుగు విధాల మేలు" అన్న సామెతకు తాను సంపూర్ణ న్యాయం చేస్తానని నవ్వుతూ చెప్పారు. తన క్యాప్స్ కలెక్షన్ గురించి ప్రశ్నించగా, కోటిలో ఒక షాప్ పెట్టుకోవచ్చు" అని చమత్కరించారు. టోపీ ఎందుకు పెట్టుకుంటారనే ప్రశ్నకు, నాకు నేనే పెట్టుకుంటా, నాకు ఎవడు పెట్టకుండా నేనే పెట్టుకుంటే నాకు ఎవడు పెట్టడు కదా అని సరదాగా సమాధానమిచ్చారు. అలాగే తనకు ఇష్టమైన హీరోల గురించి మాట్లాడుతూ, జూనియర్ ఎన్టీఆర్ తనకి ఇష్టమైన హీరో అని సుదర్శన్ వెల్లడించారు. ఎన్టీఆర్ ఎనర్జీ, డెడికేషన్ అద్భుతమని, ఆయన వెనుక ఒక సూపర్ నేచురల్ పవర్ ఉంటుందని అనిపిస్తుందని అన్నారు.సీనియర్ ఎన్టీఆర్ గారితో తన మొదటి సినిమా "శ్రీనాథ కవిసార్వభౌముడు" సమయంలోనే జూనియర్ ఎన్టీఆర్ ఆయన వద్దకు వచ్చేవాడని, చిన్ననాటి నుంచే ఆయనలో నాయకత్వ లక్షణాలు, నడకలో ఆత్మవిశ్వాసం కనిపించేవని గుర్తు చేసుకున్నారు. అమ్మగారి పర్యవేక్షణలో నాట్యం నేర్చుకోవడం, భక్త మార్కండేయ సీరియల్ లో నటించడం వంటివి పువ్వు పుట్టగానే పరిమళిస్తుందనడానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడుతూ, ఆయనలో ఒక అంతర్ముఖత్వం, ఆధ్యాత్మిక దృక్పథం ఎక్కువ అని సుదర్శన్ అన్నారు. పవన్ కళ్యాణ్ గారు విస్తృతంగా పుస్తకాలు చదువుతారని, కేవలం కాలక్షేపం కోసం కాకుండా ఒక ఫిలాసఫీని అర్థం చేసుకోవడానికి, గొప్ప వ్యక్తుల జీవిత ప్రయాణాలను తెలుసుకోవడానికి చదువుతారని అన్నారు. రామ్ చరణ్ ని వండర్ఫుల్ పర్సన్గా అభివర్ణించారు. ఆస్కార్ స్థాయి గుర్తింపు, ఉన్నతమైన కుటుంబ నేపథ్యంనుంచి వచ్చినప్పటికీ, ఆయనలో కనిపించే అద్భుతమైన వినయం, నిరాడంబరత గొప్పదని కొనియాడారు. సాటి కళాకారులను గౌరవించే విధానం, ఈగో లేని వ్యక్తిత్వం చాలా ప్రత్యేకమని, అది చాలా అరుదైన గుణమని తెలిపారు. రామ్ చరణ్ లో ఆ గుణాలు ఉన్నాయని ప్రశంసించారు. "తండ్రికి తగ్గ తనయుడు" అని ప్రశంసించారు సుదర్శన్

# నా జీవితంలో మొదటిసారి కన్నీళ్లు వచ్చిన మూమెంట్ అదే ప్రభాస్ ఎమోషనల్



ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ ఎంత డౌన్ టూ ఎర్త్ ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అంతేకాదు ఆయన ఇంట్రోవర్ట్ కూడా. జనంతో కలవడానికి ఇష్టపడరు. తన ఎమోషన్స్ ఎక్కువగా బయటపెట్టరు. అయితే తన తండ్రితో ఉన్న అనుబంధం గురించి ఒక ఇంటర్వ్యూలో తొలిసారిగా అత్యంత భావోద్వేగంగా మాట్లాడారు. తాను సహజంగా ఫీలింగ్స్ అన్నీ మనసులో ఉంటాయని.. స్నేహితులతో తప్ప తండ్రి, తల్లి వంటి కుటుంబ సభ్యులతో కూడా ఎక్కువగా మాట్లాడనని ప్రభాస్ పేర్కొన్నారు. అయితే, తన తండ్రి తన మనసులోని భావాలను, తనలో ఉన్న టెన్షన్‌ను తాను చెప్పకుండానే, కేవలం తన కనురెప్పపాటుతోనే అర్థం చేసుకుని, అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసేవారని ఆయన గుర్తుచేసుకున్నారు. తాను ఏమీ చెప్పకుండానే తన కోసం తండ్రి ఆలోచించే ఆ అద్భుతమైన విధానాన్ని, ఆయన స్పష్టమైన అవగాహనను తాను చాలా మిస్ అవుతున్నానని ప్రభాస్ హృదయపూర్వకంగా తెలియజేశారు.ఈ సందర్భంగా, ఒక ఈశ్వర్ పూజ సమయంలో జరిగిన ఒక మధురమైన, భావోద్వేగపూరితమైన జ్ఞాపకాన్ని కూడా ప్రభాస్ పంచుకున్నారు. ఆ సందర్భంలో తాను ఆవేశంగా "ఆ ఈశ్వరుడికి మూడు కళ్లయితే, ఈ ఈశ్వరుడికి మూడు గుండెలు" అనే డైలాగ్‌ను చెప్పానని, ఆ ఉద్వేగంలో ఎలా చెప్పానో కూడా తనకు తెలియదని వివరించారు. ఆ క్షణంలో తన తండ్రి తన చేయి పట్టుకుని "యస్.." అని అన్నారని, అది తన తండ్రితో తనకు ఉన్న అత్యంత అందమైన క్షణాలలో ఒకటని ప్రభాస్ భావోద్వేగంగా వెల్లడించారు. వారిద్దరి మధ్య ఉన్న లోతైన, మౌనమైన అనుబంధానికి, పరస్పర అవగాహనకు ఈ మాటలు నిదర్శనంగా నిలుస్తాయి.ల

## ఆ అందమేంటండీ బాబూ..
### హీరోయిన్లు సైతం సైడ్ అయ్యేలా ఉన్నారుగా



ఈమధ్య కాలంలో సినీతారల కంటే ఎక్కువగా సీరియల్ నటీనటులకే ఫాలోయింగ్ ఉంటుంది. ఈమధ్య కాలంలో బుల్లితెరపై పక్క రాష్ట్రాల తారలు సందడి చేస్తున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్ అంటే ఠక్కున కన్నడ తారలే గుర్తుకు వస్తుంటారు. కానీ ఇప్పుడు ఒక తెలుగమ్మాయి మాత్రం స్మాల్ స్క్రీన్ పై తనదైన ముద్ర వేస్తుంది. ఇంతకీ అమ్మడు ఎవరో గుర్తుపట్టారా.. ?ప్రస్తుతం బుల్లితెరపై సీరియల్ హీరోయిన్ల కంటే ఎక్కువగా విలన్లకే ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టార్ హీరోయిన్లను మించిన ఫిట్నెస్, గ్లామర్ లుక్స్ తో స్మాల్ స్క్రీన్ పై సత్తా చాటుతున్నారు కొందరు ముద్దుగుమ్మలు. అందులో గాయత్రి సింహాద్రి ఒకరు. ఈ పేరు చెబితే తెలుగు అడియన్స్ అస్సలు గుర్తుపట్టలేరు. ప్రస్తుతం బుల్లితెరపై సీరియల్ హీరోయిన్ల కంటే ఎక్కువగా విలన్లకే ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టార్ హీరోయిన్లను మించిన ఫిట్నెస్, గ్లామర్ లుక్స్ తో స్మాల్ స్క్రీన్ పై సత్తా చాటుతున్నారు కొందరు ముద్దుగుమ్మలు. అందులో గాయత్రి సింహాద్రి ఒకరు. ఈ పేరు చెబితే తెలుగు అడియన్స్ అస్సలు గుర్తుపట్టలేరు. గాయత్రి సింహాద్రి అలియాస్ జ్యోత్స్న. ఈ పేరు చెబితే ఠక్కున గుర్తుపట్టేస్తారు. కార్తీక్ దీపం 2 సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. అచ్చ తెలుగమ్మాయి.. బుల్లితెరపై విలనిజంతో ఔరా అనిపిస్తుంది. మరోవైపు గ్లామర్ ఫోటోషూట్లతో నెటిజన్లను కట్టిపడేస్తుంది ఈ ముద్దుగుమ్మ. గాయత్రి సింహాద్రి అలియాస్ జ్యోత్స్న. ఈ పేరు చెబితే ఠక్కున గుర్తుపట్టేస్తారు. కార్తీక్ దీపం 2 సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. అచ్చ తెలుగమ్మాయి.. బుల్లితెరపై విలనిజంతో ఔరా అనిపిస్తుంది. మరోవైపు గ్లామర్ ఫోటోషూట్లతో నెటిజన్లను కట్టిపడేస్తుంది ఈ ముద్దుగుమ్మ.జ్యోత్స్న పాత్రలో గాయత్రి యాక్టింగ్ వేరేలెవల్ అని చెప్పాలి. ఆమె యాక్టింగ్, లుక్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇక విలన్ పాత్రలో ఆమె నటన గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏ సీన్లో ఆమె కనిపించినా ఫ్యామిలీ అడియన్స్ కోపంతో రగిలిపోతుంటారు. అంతగా తన పాత్రలో ఒదిగిపోయింది. జ్యోత్స్న పాత్రలో గాయత్రి యాక్టింగ్ వేరేలెవల్ అని చెప్పాలి. ఆమె యాక్టింగ్, లుక్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇక విలన్ పాత్రలో ఆమె నటన గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏ సీన్లో ఆమె కనిపించినా ఫ్యామిలీ అడియన్స్ కోపంతో రగిలిపోతుంటారు. అంతగా తన పాత్రలో ఒదిగిపోయింది.ప్రస్తుతం కార్తీక దీపం 2 సీరియల్లో విలన్ పాత్రలో నటిస్తున్న ఈ అమ్మడు.. నిజానికి సినిమాల్లో హీరోయిన్ కావాలనుకుంది. మ్యాడ్ వంటి సినిమాలో గుర్తింపు లేని పాత్ర చేసింది. కానీ ఆమెకు పాపులారిటీ తెచ్చిపెట్టింది మాత్రం కార్తీక దీపం 2 సీరియల్. ప్రస్తుతం కార్తీక దీపం 2 సీరియల్లో విలన్ పాత్రలో నటిస్తున్న ఈ అమ్మడు.. నిజానికి సినిమాల్లో హీరోయిన్ కావాలనుకుంది. మ్యాడ్ వంటి సినిమాలో గుర్తింపు లేని పాత్ర చేసింది. కానీ ఆమెకు పాపులారిటీ తెచ్చిపెట్టింది మాత్రం కార్తీక దీపం 2 సీరియల్.ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటుంది గాయత్రి సింహాద్రి. రోజూ గ్లామరస్ ఫోటోలతో నెట్టింట రచ్చ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఇప్పుడు బ్లాక్ కలర్ శారీలో మతిపోగొట్టేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం ఆమె లేటేస్ట్ ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటుంది గాయత్రి సింహాద్రి. రోజూ గ్లామరస్ ఫోటోలతో నెట్టింట రచ్చ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఇప్పుడు బ్లాక్ కలర్ శారీలో మతిపోగొట్టేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం ఆమె లేటేస్ట్ ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి.



## అలాంటివాటిని నా దగ్గరకు కూడా రానివ్వను.. గట్టిగ ఇచ్చిపడేసిన సమంత

స్టార్ హీరోయిన్ సమంత ఇప్పుడు సినిమాల స్పీడ్ పెంచేశారు. ఓ వైపు నిర్మాతగా మరో వైపు హీరోయిన్ గా నటిస్తూ బిజీగా ఉన్నారు. మొన్నామధ్య శుభం అనే సినిమాతో నిర్మాతగా మారి మంచి విజయాన్ని అందుకుంది సామ్. ఇక ఇప్పుడు హీరోయిన్ గా మరోసారి ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతుంది. మా ఇంటి బంగారం అనే సినిమాతో సామ్ రానుంది. ఈ సినిమా లేడీ ఓరియెంటెడ్ కథతో తెరకెక్కిందని తెలుస్తుంది. పెళ్లి తర్వాత సమంత నుంచి వస్తున్న మొదటి సినిమా ఇదే కావడం విశేషం.. ఈ చిత్రం మే 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇదిలా ఉంటే సామ్ తాజాగా సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించింది.అభిమానులు అడిగిన ప్రశ్నలకు సామ్ ఆసక్తికర సమాదానాలు పంచుకుంది. కాగా సోషల్ మీడియాలో వచ్చే పాజిటివ్ అలాగే నెగిటివ్ రియాక్షన్స్ మీద కామెంట్స్ అని ఓ నెటిజన్ అడగ్గా సామ్ ఆసక్తికర సమాధానం చెప్పింది. ప్రశంసలు నన్ను కదిలించలేవు. అలాగే విమర్శలు కూడా నాపై పెద్దగా ఎఫెక్ట్ చూపించావు. నేను వాటిని పట్టించుకోను. కానీ, నెగెటివిటీని నా ఇంటివరకు తీసుకొస్తే మాత్రం మిమ్మల్ని బ్లాక్ చేస్తాను అని తెలిపింది. అంతే కాదు నేను మిమ్మల్ని బ్లాక్ చేశాను అంటే నేను బాధపడ్డట్టు కాదు.. మీలాంటి వారికి నా దాగ్గర చోటు లేదు అని అర్థం అని తెలిపింది సామ్.అదేవిధంగా.. మరో నెటిజన్ మీలోని ఓ ఫన్నీ థింగ్ ఏంటి అని అడగ్గా.. దానికి సమాధానమిస్తూ.. నాకు బాగా నవ్వు వస్తే కిందపడి మరీ నవ్వుతాను అని తెలిపింది. ఎక్కువ బాధ లేదా ఒత్తిడికి గురైనప్పుడు ఏం చేస్తారని అడగ్గా.. మెడిటేషన్ చేస్తానని తెలిపింది సమంత. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. సమంత విషయానికొస్తే ఇటీవలే రాజ్ ను రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరి వివాహం చాలా సింపుల్ గా జరిగింది.

## హిట్ కోసం గట్టి గానే ప్రయత్నిస్తున్న చిట్టి



సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయం ఉన్నా అదృష్టం లేని ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు వారిలో ఫరియా అబ్దుల్లా ఒకరు. చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది. కానీ ఆఫర్స్ మాత్రం అనుకున్నంతగా అందుకోలేకపోతుంది. సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయం ఉన్నా అదృష్టం లేని ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు వారిలో ఫరియా అబ్దుల్లా ఒకరు. చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది. కానీ ఆఫర్స్ మాత్రం అనుకున్నంతగా అందుకోలేకపోతుంది. జాతిరత్నాలు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఫరియా అబ్దుల్లా. తొలి సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాలో అందం, అమాయకత్వంతో కట్టిపడేసింది. సినిమా తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది ఈ ముద్దుగుమ్మ. జాతిరత్నాలు సినిమాతో హీరోయిన్ గా పరిచయంఅయ్యింది ఫరియా అబ్దుల్లా. తొలి సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాలో అందం, అమాయకత్వంతో కట్టిపడేసింది. సినిమా తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది ఈ ముద్దుగుమ్మ. అవకాశాలు అయితే వచ్చాయి కానీ హిట్స్ మాత్రం పడలేదు. చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. ఆ మధ్య శ్రీ సింహతో కలిసి నటించిన మత్తువదలరా 2 సినిమా ఒక్కటి కాస్త పర్లేదు అనిపించుకుంది. కానీ ఆతర్వాత అన్ని ఫ్లాప్ అయ్యాయి. అవకాశాలు అయితే వచ్చాయి కానీ హిట్స్ మాత్రం పడలేదు. చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. ఆ మధ్య శ్రీ సింహతో కలిసి నటించిన మత్తువదలరా 2 సినిమా ఒక్కటి కాస్త పర్లేదు అనిపించుకుంది. కానీ ఆతర్వాత అన్ని ఫ్లాప్ అయ్యాయి. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్ లోనూ మెప్పించింది ఈ అమ్మడు. బంగార్రాజు సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది ఫరియా. అలాగే అఖిల్ నటించిన మోస్ట్ ఎలిజిబిల్ బ్యాచిలర్, నవీన్ పోలిశెట్టి ఒకరాజు ఒక రాణి సినిమాలో గెస్ట్ రోల్స్ లనూ నటించింది హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్ లోనూ మెప్పించింది ఈ అమ్మడు. బంగార్రాజు సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది ఫరియా. అలాగే అఖిల్ నటించిన మోస్ట్ ఎలిజిబిల్ బ్యాచిలర్, నవీన్ పోలిశెట్టి ఒకరాజు ఒక రాణి సినిమాలో గెస్ట్ రోల్స్ లనూ నటించింది చివరిగా గుర్రం పాపి రెడ్డి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. హాట్ హాట్ ఫొటోలతో నెట్టింట రచ్చ చేస్తుంది. ఈ బ్యూటీ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. చివరిగా గుర్రం పాపి రెడ్డి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. హాట్ హాట్ ఫొటోలతో నెట్టింట రచ్చ చేస్తుంది. ఈ బ్యూటీ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.

# నాలుగు పేజీల డైలాగ్‌ను సింగిల్ టెక్‌లో చెప్పేశాడు



దర్శకుడు గుణశేఖర్ తెరకెక్కించే సినిమాలకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. ఒకప్పుడు గుణశేఖర్ సినిమాలు బాక్సాఫీస్ ను షేక్ చేశాయి. ఇటీవలే ఆయన యుఫోరియా అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కానీ ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుణశేఖర్ చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. ఈ ఇంటర్వ్యూలో ఆయన తెరకెక్కించిన సినిమాలు, అలాగే హీరోల గురించి కొన్ని విషయాలను పంచుకున్నారు. అందులో ముఖ్యంగా సైనికుడు సినిమా షూటింగ్ సమయంలో నటుడు మహేష్ బాబు చూపిన అద్భుతమైన డైలాగ్ డెలివరీ గురించి వివరించారు. సాధారణంగా మహేష్ బాబు షూటింగ్‌కు వచ్చాక డైలాగ్ పేపర్లు చూస్తారని, అయితే సైనికుడులోని ఒక సన్నివేశంలో సుమారు నాలుగు, ఐదు పేజీల పొడవైన డైలాగులు ఉన్నాయని గుణశేఖర్ తెలిపారు. గోపాలకృష్ణ గారు అద్భుతంగా రాసిన ఆ డైలాగ్‌లను మహేష్ రాత్రి చూసి, మరుసటి రోజు సెట్‌లో అందరికీ గూస్‌బంప్స్ తెప్పించిందని, మహేష్ బాబు అద్భుతమైన ఎక్స్‌ప్రెషన్స్‌తో చెప్పిన ఆ డైలాగులను ఇప్పటికీ ప్లే చేస్తుంటారని గుణశేఖర్ గుర్తు చేసుకున్నారు. సైనికుడు సినిమా యూ.ఎస్.ఏ.లో జరిగిన ప్రీమియర్ గురించి కూడా ప్రస్తావించారు. మహేష్ బాబుతో సహా చిత్ర బృందం అక్కడికి వెళ్లిన విషయాన్ని పంచుకున్నారు గుణశేఖర్. అలాగే జూనియర్ ఎన్టీఆర్‌తో సినిమా చేయాలనుకున్న ప్రాజెక్ట్ గురించి కూడా గుణశేఖర్ ప్రస్తావించారు. ఒక్కడు లేదా అర్జున్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్‌తో కథా చర్చలు నడిచాయని, జైభేరి కిషోర్ గారు నిర్మాతగా ఆరు నెలల పాటు చర్చలు జరిపినప్పటికీ, కథ సంతృప్తికరంగా లేకపోవడంతో ఆ ప్రాజెక్ట్ వర్కౌట్ కాలేదని ఆయన తెలిపారు

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617566